
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 27 ఆగష్టు , 2025
16 పేజీలు





# నిబంధనలకు పాతర




- ఇష్టారీతిలో వ్యవహరిస్తున్న జిల్లా మీసేవా అధికారి
- జిల్లాలో విచ్చలవిడిగా మీసేవా కేంద్రాల అనుమతులు
- అడ్రస్‌లు ఒక చోట కేంద్రాల నిర్వహణ మరోక్కచోట
- మీ సేవా కేంద్రాల అడ్రస్ మార్పులో చేతివాటం..?
- ఉద్యోగుల కుటుంబాల మీసేవా కేంద్రాలను రద్దు చేయాలి
- నిబంధనలను ఉల్లంఘిస్తున్న అధికారి
- పత్రిక కథనాలకు స్పందించని అధికారులు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలో మీసేవా కేంద్రాల నిర్వహణ అధికారి అడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తు న్నాడు. గ్రామీణ ప్రాంతాల్లో మీ సేవా కేంద్రాలకు జిల్లా కేంద్రంలో విచ్చల విడిగా అనుమతులు ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కిలోమీటర్ల దూరంలో మీసేవా కేంద్రం ఉంటే జిల్లా కేంద్రంలో అర కిలోమీటరులోనే అనేక మీ సేవా కేంద్రాలకు అనుమతులు ఇవ్వడమే కాకుండా ఒక చోట ఉండాల్సిన కేంద్రం మరో చోట నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఉద్యోగులు కుటుంబానికి చెందిన వారి మీ సేవా కేంద్రాలను తక్షణమే రద్దు చేసి నిరుద్యోగులకు కేంద్రాలను ఇప్పించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబందనలను ఉల్లంఘించి తన ఇష్టానురీతిలో వ్యవహరిస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. మీ సేవా కేంద్రాల సంబందిత అధికారి కేంద్రాల అడ్రస్ మార్పులో జిల్లా కలెక్టర్ అనుమతులు ఇచ్చారని చెప్పడం విడ్డూరంగా ఉంది.

2వ పేజీలో...

### ఉన్నత లక్ష్యాలే

## లక్ష్యంగా కష్టపడి చదివాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.
- విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచన
- విద్యార్థుల నడవడికను గుర్తించాలని ఆదేశాలు
- విద్యా బోధనలో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

కన్నాయిగూడెం మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా పర్యటించారు. ఆశ్రమ పాఠశాలలోని 8, 9, 10 వ తరగతి విద్యార్థులను ఒకే తరగతి గదిలో కూర్చబెట్టి వివిధ అంశాలపై విద్యార్థులను కలెక్టర్ ప్రశ్నలు అడిగారు. ఈ సమయంలో 10 తరగతిలో ఓ ఉపాధ్యాయుడు సాంఘిక శాస్త్రానికి సంబంధించిన పాఠ్యాంశం విద్యార్థులకు బోధిస్తుండడంతో ఆ పాఠ్యాంశానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి విద్యార్థుల నుండి కలెక్టర్ సమాధానాలు రాబట్టారు.విద్యార్థులతో పాఠాలు చదివించారు.

2వ పేజీలో...



విఘ్నేశ్వరుడి పూజకు అత్యంత ప్రాధాన్యత నిర్విఘ్నంగా పనులు పూర్తి కావాలని పూజలు భారతీయులు జరుపుకునే ముఖ్యమైన పండుగ వినాయక చవితి

## కొలువు దీరనున్న గణనాథులు

2 లో..

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

తెలుగు సంవత్సరంలో మొదటి పండుగ వినాయక చవితి తో ప్రారంభమవుతుంది. ఏ శుభ కార్యక్రమం తలపెట్టిన మొదటగా విగ్నేశ్వరుడు పూజతో ప్రారంభిస్తారు. ఎలాంటి విఘ్నాలు కలగకుండా పనులు నిర్విఘ్నంగా ముందుకు సాగాలని విఘ్నేశ్వరుడి పూజ చేస్తారు. ఆ తర్వాతనే మిగిలిన కార్యక్రమాన్ని కొనసాగిస్తారు. ఈ క్రమంలోనే తెలుగు సంవత్సరం లో ప్రథమ పండుగ వినాయక చవితిగా చెప్పుకుంటాం. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నేడు గణనాథులు కొలువు ధీరనున్నారు.

### చెత్త తరలింపు వాహనాలను వెంటనే

## మరమ్మత్తు చేయాలి

జాప్యాన్ని ఉపేక్షించేది లేదు: వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి .. కమిషనర్‌తో కలిసి వాహన షెడ్,ట్రాన్స్ ఫర్ స్టేషన్ పనితీరు పరిశీలన...



2వ పేజీలో...

**వరంగల్ జిల్లా బ్యూరో, ప్రభాత వార్త :** చెత్త తరలింపు వాహనాల మరమ్మత్తులో జాప్యాన్ని ఉపేక్షించేది లేదని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బల్దియా హన్మకొండ లో ఏర్పాటు చేసిన వెహికల్ షెడ్ ను మంగళవారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి సందర్శించి వాహన షెడ్,ట్రాన్స్ ఫర్ స్టేషన్ పనితీరు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్ పనితీరు వాహనాలు మరమ్మత్తుల పురోగతిని అడిగి తెలుసుకున్న మేయర్ వెహికల్ షెడ్ ప్రాంతంలో గతం లో ఉన్న గుడిసె వాసులకు రెండు పడకల గదులు కేటాయించిన నేపద్యంలో ఖాళీ ఐన అప్రాంతంలో వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మించి ఆవరణలో గ్రీనరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవా లన్నారు.

### ఉన్నత లక్ష్యాలే

# లక్ష్యంగా కష్టపడి చదివాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచన**

**విద్యార్థుల నడవడికను గుర్తించాలని ఉపాధ్యాయులకు ఆదేశాలు**

**విద్యా బోధనలో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి.**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త**



కన్నాయిగూడెం మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా పర్యటించారు. ఆశ్రమ పాఠశాలలోని 8, 9, 10 వ తరగతి విద్యార్థులను ఒకే తరగతి గదిలో కూర్చబెట్టి వివిధ అంశాలపై విద్యార్థులను కలెక్టర్ ప్రశ్నలు అడిగారు. ఈ సమయంలో 10 తరగతిలో ఓ ఉపాధ్యాయుడు సాంఘిక శాస్త్రానికి సంబంధించిన పాఠ్యాంశం విద్యార్థులకు బోధిస్తుండడంతో ఆ పాఠ్యాంశానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి విద్యార్థుల నుండి కలెక్టర్ సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. విద్యార్థులను వారి తల్లిదండ్రుల వివరాలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యంతో కష్టపడి చదివి అత్యున్నతమైన స్థానంలో నిలవాలని సూచించారు. విద్యాబోధనలో ఏవైనా సమస్యలుఎదురైతే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ. కన్నాయిగూడెం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని జనరల్ ఇన్ పేషెంట్ వార్డ్ను, ల్యాబ్ టెక్నీషియన్ గదిని పరిశీలించారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఉద్యోగులు వారికి కేటాయించిన గృహ సముదాయాలలో ఉండి ప్రజలకి అందుబాటులో ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వ్యాధుల నియంత్రణ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జనరల్ ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకుని, వైద్యాధికారి, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవల పట్ల ఆరా తీశారు. జనరల్ ఓపి రిజిస్టర్ ను పరిశీలించి, ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకు ఎంతమంది వస్తున్నారని ఆరా తీశారు. జ్వరంతో వచ్చిన ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు చేయాలని, వర్షా కాలానికి సరిపడే మలేరియా డెంగ్యూ ఆర్డిటి కిట్లు, మందులు అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలన్నారు. సరిపడా మందులు అందుబాటులో లేని క్రమంలో జిల్లా కార్యాలయానికి తెలియజేసి మందులను సమకూర్చుకోవాలని వైద్యులకి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకట నారాయణ, ఎంపిడిఓ సాజిద, హెడ్మాస్టర్ రాజశేఖర, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుడు డాక్టర్ అభినవ్, ఉపాధ్యాయులు నరేష్, కోటయ్య, లక్ష్మయ్య, విద్యార్థులు, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనలకు పాతర...

**ఇష్టారీతిలో వ్యవహరిస్తున్న జిల్లా మీసేవా అధికారి**

**- జిల్లాలో విచ్చలవిడిగా మీసేవా కేంద్రాల అనుమతులు**

**- అడ్రస్‌లు ఒక చోట కేంద్రాల నిర్వహణ మరొక్కచోట**

**- మీ సేవా కేంద్రాల అడ్రస్ మార్పులో చేతివాటం..?**

**- ఉద్యోగుల కుటుంబాల మీసేవా కేంద్రాలను రద్దు చేయాలి**

**- నిబందనలను ఉల్లంఘిస్తున్న అధికారి**

**- పత్రిక కథనాలకు స్పందించని అధికారులు**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లాలో మీసేవా కేంద్రాల నిర్వహణ అధికారి అడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నాడు. గ్రామీణ ప్రాంతాల్లో మీ సేవా కేంద్రాలకు జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కిలోమీటర్ల దూరంలో మీసేవా కేంద్రం ఉంటే జిల్లా కేంద్రంలో అర కిలోమీటరులోనే అనేక మీ సేవా కేంద్రాలకు అనుమతులు ఇవ్వడమే కాకుండా ఒక చోట ఉండాల్సిన కేంద్రం మరో చోట నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఉద్యోగులు కుటుంబానికి చెందిన వారి మీ సేవా కేంద్రాలను తక్షణమే రద్దు చేసి నిరుద్యోగులకు కేంద్రాలను ఇప్పించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబందనలను ఉల్లంఘించి తన ఇష్టానురీతిలో వ్యవహరిస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. మీ సేవా కేంద్రాల సంబందిత అధికారి కేంద్రాల అడ్రస్ మార్పులో జిల్లా కలెక్టర్ అనుమతులు ఇచ్చారని చెప్పడం విడ్డూరంగా ఉంది. మీ సేవా కేంద్రాల అనుమతులు, అడ్రస్ మార్పులో అవినీతి జరుగుతుందని పత్రిక కథనాలు వచ్చిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు. పలు మీసేవా కేంద్రాల్లో ధరఖాస్తులకు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు మెండుగానే వినిపిస్తున్నాయి. మీ సేవా కేంద్రాలపై ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబందిత అధికారి ఏ ఒక్కరోజు కూడా తనిఖీ చేసిన దాఖలాలు లేకపోవడంలో వారిరువురికి మద్య ఉన్న లోపాయకార ఒప్పందం ఏంటని పలువురు గుసగుసలాడుతున్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లోని మీసేవా కేంద్రాల లాగిన్ ఐడిలతో జిల్లా కేంద్రంలోని మీసేవా కేంద్రాల్లో నడిపిస్తున్నట్లు సమాచారం.

**అడ్రస్ ఒక చోట.. కేంద్రాల నిర్వహణ మరోక చోట:**

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో పలు మీసేవా కేంద్రాలు ప్రభుత్వ నిబందనలకు విరుద్ధంగా నడిపిస్తున్నారు. కురవి గేట్ బంధం చెరువు దగ్గర ఉండాల్సిన మీ సేవ కేంద్రాన్ని రామాలయం వద్ద నిర్వహిస్తున్నారు. వెంకట్రామా థియోటర్ వద్ద ఉండాల్సిన మీ సేవా కేంద్రాన్ని స్టేషన్ రోడ్‌లో నిర్వహిస్తున్నారు. పత్తిపాక,సాలార్‌తండా,సాంక్రియ తండా అడ్రస్ ఉన్న మీ సేవా కేంద్రాన్ని నెహ్రూసెంటర్‌లో నడిపిస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఇంతా జరుగుతున్నా సంబందిత అధికారి మాత్రం నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరించడం గమనార్హం. జిల్లా కేంద్రంలో అధిక జనాభా ఉండడం వలన వారికి అందుబాటులో మీ సేవా కేంద్రాలు ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనుమతి ఇస్తే అట్టి అనుమతులను సంబందిత మీసేవా కేంద్రాల నిర్వాహకులు తుంగలో తొక్కి జిల్లా నడిబొడ్డుకు తరలివస్తుంటే సంబందిత అధికారి చూస్తు ఉండడం వెనుక మర్మం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మీ సేవా కేంద్రాలపై పర్యవేక్షణ చేపట్టి ఉన్న అడ్రస్‌లోనే మీ సేవా కేంద్రాలను నిర్వహించేలా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### చెత్త తరలింపు వాహనాలను వెంటనే

# మరమ్మత్తు చేయాలి

**జాప్యాన్ని ఉపేక్షించేది లేదు: వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి .. కమిషనర్‌తో కలిసి వాహన షెడ్,ట్రాన్స్ ఫర్ స్టేషన్ పనితీరు పరిశీలన...**

**వరంగల్ జిల్లా బ్యూరో 26 ఆగస్టు,ప్రభాత వార్త :** చెత్త తరలింపు వాహనాల మరమ్మత్తులో జాప్యాన్ని ఉపేక్షించేది లేదని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బల్దియా హన్మకొండ లో ఏర్పాటు చేసిన వెహికల్ షెడ్ ను మంగళవారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి సందర్శించి వాహన షెడ్,ట్రాన్స్ ఫర్ స్టేషన్ పనితీరు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్ పనితీరు వాహనాలు మరమ్మత్తుల పురోగతిని అడిగి తెలుసుకున్న మేయర్ వెహికల్ షెడ్ ప్రాంతంలో గతం లో ఉన్న గుడిసె వాసులకు రెండు పడకల గదులు కేటాయించిన నేపద్యంలో ఖాళీ ఐన అప్రాంతంలో వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మించి ఆవరణలో గ్రీనరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, షెడ్ లో నల్లరేగడి మట్టి వల్ల బురద అయి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, ఈ ప్రాంతంలో మెటల్ రోడ్ వేయాలని, సులువుగా వాహనాలు సాగేలా ర్యాంప్ ఏర్పాటు చేయాలని, వాహనాలు మరమత్తులు చేయడానికి అన్ని రకాల పనిముట్లు అందుబాటులో ఉంచి, జాప్యాన్ని నివారించి ఎప్పటికపుడు శానిటేషన్ ఇంజనీరింగ్ సమన్వయంతో పనిచేస్తూ వాహనాల మరమత్తులో ఆలస్యం లేకుండా, చెత్త తరలింపులో జాప్యం జరగకుండా చూడాలని, షెడ్ లో పనిచేసే మెకానిక్ లు సిబ్బందికి కనీస మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. సి సి కెమెరా లను పరిశీలించిన మేయర్ మరిన్ని. సిసి కెమెరాలు ఏర్పాటు.చేసి షెడ్‌లో భద్రతను మరింత బలోపేతం చేయాలన్నారు. రామ్ పూర్ డంపు సైట్ వద్ద ఇద్దరు పంక్చర్ మెకానిక్ లను ఏర్పాటు చేసి చెత్త తరలింపు వాహనాలు నిలిచిపోకుండా చూడాలన్నారు. వెహికల్ షెడ్ లో నిలిపి ఉన్న వాహనాల నుండి బ్యాటరీలు ఎత్తుకెళుతున్నారని తమ దృష్టికి వచ్చిందని వెంటనే పోలీస్ లకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసేవిధం గా చూడాలని, బ్యాటరీలకు లాక్ సిస్టం ఏర్పాటు చేయాలని మేయర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఇంచార్జి ఎస్ ఈ ,సిటీ ప్లానర్ మహేందర్ రవీందర్ రాడేకర్ ఈ ఈ లు రవికుమార్ మాధవి లత ఏ సి పి ప్రశాంత్ డి ఈ శివానంద్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏ ఈ లు సంతోష్ కుమార్ ఫణి తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరనున్న గణనాథులు

**విఘ్నేశ్వరుడి పూజకు అత్యంత ప్రాధాన్యత**

**నిర్విఘ్నంగా పనులు పూర్తి కావాలని పూజలు**

**భారతీయులు జరుపుకునే ముఖ్యమైన పండుగ వినాయక చవితి**

**విఘ్నేశ్వరుడి పుట్టినరోజును వినాయక చవితిగా జరుపుకుంటారు**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

తెలుగు సంవత్సరంలో మొదటి పండుగ వినాయక చవితి తో ప్రారంభమవుతుంది. ఏ శుభ కార్యక్రమం తలపెట్టిన మొదటగా విగ్నేశ్వరుడు పూజతో ప్రారంభిస్తారు. ఎలాంటి విఘ్నాలు కలగకుండా పనులు నిర్విఘ్నంగా ముందుకు సాగాలని విఘ్నేశ్వరుడి పూజ చేస్తారు. ఆ తర్వాతనే మిగిలిన కార్యక్రమాన్ని కొనసాగిస్తారు. ఈ క్రమంలోనే తెలుగు సంవత్సరం లో ప్రథమ పండుగ వినాయక చవితిగా చెప్పుకుంటాం. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నేడు గణనాథులు కొలువు ధీరనున్నారు. ఈ మేరకు వినాయక మండపాలను సిద్ధం చేశారు. వినాయక విగ్రహాలను మండపాల వద్దకు చేర్చారు. వినాయక నవరాత్రుల ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు. పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ వేడుకలకు సిద్ధమయ్యారు. పోలీసుల అనుమతి తీసుకొని మండపాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ శాఖ అధికారుల ఆదేశం మేరకు 500 రూపాయలు డిడి చెల్లించి విద్యుత్ కనెక్షన్ పొందారు. అంతేకాకుండా ఆయా శాఖల అధికారుల సూచనలను, నియమ నిబంధనలను పాటిస్తూ నవరాత్రుల వేడుకలు జరుపుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. డీజే లకు అనుమతి ఇవ్వలేదు. వినాయక మండపాల వద్ద అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని అధికారు లు సూచించగా అందుకు అనుగుణంగా ఉత్సవ కమిటీల సభ్యులు కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. భారతీయులు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో వినాయక చవితి ఒక పండుగ. పార్వతీ పరమేశ్వరుల కుమారుడైన వినాయకుడి పుట్టినరోజును వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపద మాసం శుక్ల చతుర్థి మధ్యాహ్నా శుభ సమయంలో హస్తా నక్షత్రంలో చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. కైలాసంలో పార్వతి దేవి రాక గురించి విని ఎంతో సంతోషించి తల స్నానం చేయడానికి నలుగు పెట్టుకుంటూ ఆ నలుగుతూ ఒక బాలుని రూపాన్ని తయారుచేసి బొమ్మకు ప్రాణం పోసి ద్వారం వద్ద కాపలాగా ఉంచి ఎవరిని రానివ్వ వద్దని చెప్పింది. బాలుడు సాక్షాత్తు పరమేశ్వరుని ఎదుర్కొని తల్లి ఆనతి నెరవేర్చాడు. ఆ దిక్కారానికి కోపం వచ్చిన పరమశివుడు అతని శిరచ్ఛేదం గావించి లోపలికి వెళ్ళాడు. ఈ క్రమంలో పార్వతి దేవి స్నానం ముగించి చక్కగా అలంకరించుకొని పతిదేవుని రాకకై ఎదురుచూస్తుంది. శివునికి ఎదురు వెళ్లి ప్రియ సంభాషణలు చేస్తుండగా ద్వారం దగ్గర ఉన్న బాలుని విషయము చర్చకు వచ్చింది. శివుడు చేసిన పని విని ఎంతో దుఃఖించగా శివుడు కూడా చింతించి గజాసురుని శిరస్సును అతికించి బాలుడిని బతికించాడు. దీంతో గజాననుడిగా పేరుపొందాడు వినాయకుడు. వాహనము ఎలుక. గజాననుడు తల్లిదండ్రులను భక్తిశ్రద్ధలతో కొలిచాడు. కొన్ని సంవత్సరాల తర్వాత పార్వతీ పరమేశ్వరులకు కుమారస్వామి జన్మించాడు. ఆయన వాహనము నెమలి. మహాబలశాలి. ఇది ఇలా ఉండగా 1892 లో ప్రజా వ్యతిరేక అసెంబ్లీ చట్టం ద్వారా హిందూ సమావేశాలపై బ్రిటిష్ ప్రభుత్వం నిషేధాన్ని విధించింది. స్వాతంత్ర సమరయోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ బ్రిటిష్ వారిపై భారత స్వాతంత్రోద్యమం కు మద్దతుగా ప్రజలందరిలో జాతీయ స్ఫూర్తి రగిలించే వచ్చిన అవకాశాలను వదిలిపెట్టలేదు. దేశవ్యాప్తంగా అందర్నీ ఒకటి చేసే సంకల్పంతో నిరంతరంగా సాగుతున్న గణపతి ఉత్సవాలు, శివాజీ ఉత్సవాలు మొదటిసారిగా ప్రారంభించి సాధించాడు. భారతీయుల పూజా మందిరాల్లో జరిగే గణేశ పూజకు సామూహికమైన సామాజికమైన ప్రాధాన్యత అందించడంలో బాలగంగాధర్ తిలక్ చేసిన కృషి ఎనలేనిది. వినాయక చవితి సందర్భంగా నిర్వహించే పూజలో విగ్నేశ్వరుని కథ కూడా అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. సూత మహాముని శవనకాది మహామునులకు విగ్నేశ్వరుని కథ వివరించాడు. గజరూపం గల రాక్షసుడు ఒకరు పరమశివుని కొరకు చేసిన ఘోరమైన తపస్సు ఈ క్రమంలో పరమశివుడు గజాసురుని కడుపులో ప్రవేశించటం ఆ తర్వాత పార్వతి దేవి మహావిష్ణువును పరమేశ్వరుడిని కాపాడమని ప్రార్థించటము అందుకు మహావిష్ణువు స్పందించిన విషయము విగ్నేశ్వరుని కథలో వివరించడం జరిగింది. విగ్నేశ్వర పూజ సందర్భంగా 21 రకాల ఆకులతో పూజిస్తారు. పుష్పాలతో ఆదంగ పూజ చేస్తారు. విఘ్నేశాధిపత్యం కథను కూడా ఈ సందర్భంగా తెలుసుకుంటారు. విఘ్నేశ్వరుడు, కుమారస్వామి కి సంబంధించిన అంశాలను విగ్నేష్ ఆధిపత్యానికి కారణాలను వివరిస్తారు. గృహాల గుమ్మాలకు మామిడి ఆకులను అలంకరించి, గృహాలను శుభ్రంగా నీటితో కడిగి వినాయక చవితి వేడుకలను జరుపుకుంటారు. పసుపు, కుంకుమ, గంధం, పాలు, పండ్లు, ఉండ్రాళ్ళు, నైవేద్యంగా సమర్పిస్తారు. నవరాత్రుల సందర్భంగా పూజా కార్యక్రమంలో పలువురు దంపతులు పీఠలపై కూర్చుంటారు. ఎంతో నిష్టతో కార్యక్రమాలను నిర్వహిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఈ సందర్భంగా చేపడతారు. ఈ సంవత్సరం వినాయక చవితి పర్వదినం వచ్చేనాటికి భారీ వర్షాలు పడి చెరువులు, కాలువలు, బావులు, ప్రాజెక్టులు పూర్తిగా నిండాయి. గణేష్ నిమజ్జనాలకు నీటి సమస్య లేదు. నవరాత్రుల అనంతరం గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేస్తారు. ఎక్కువ శాతం మట్టి విగ్రహాలను వినియోగించాలని ప్రజలను చైతన్యపరిచారు.

# మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

తరిగొప్పుల, ఆగస్టు 26 ప్రభాతవార్త :

జిల్లాలో సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, అమ్మకాలు పూర్తయ్యేంత వరకు ఫర్టిలైజర్‌షాప్ యజమానులు సరిపడా సిబ్బందిని పెట్టుకొని, రైతులకు ఇబ్బంది కలిగించకుండా అమ్మకాలు జరపాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. మంగళవారం తరిగొప్పుల మండలంలో కలెక్టర్ విస్తృత తనిఖీలు, పరిశీలనలు జరిపారు. ముందుగా ఆగ్రోస్ సేవకేంద్రాన్ని, పలు ఫర్టిలైజర్‌షాప్‌లను కలెక్టర్ సందర్శించి, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించి ఎంతమందికి ఎన్నిబస్తాలు అమ్మారు అని, ఆయా రైతులకు ఎన్ని ఎకరాలు ఉన్నాయి తదితర వివరాలను తనిఖీ చేశారు. ఎక్కువ క్రౌడ్ కాకుండా షాప్ యజమానులు సరిపడా సిబ్బందిని పెట్టుకొని యూరియా అమ్మకాలు త్వరగా అయ్యేలా చూసుకోవాలన్నారు.



అనంతరం కేజీవీబీ పాఠశాలకు వెళ్లి విద్యార్థులు మట్టితో తయారుచేసిన గణపతి ప్రతిమలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన తయారీకి వాడుతున్న వంట సరుకులను, పప్పు ధాన్యాలను, కూరగాయలను పరిశీలించి వంటకి వాడే ప్రతీవస్తువు తాజాగా ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల దగ్గరికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి ఇసుక, మొరం సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్, ఎంపీడీఓలు ఎప్పటికప్పుడు సమావేశాలు పెట్టుకొని ఇసుక, మొరం, కంకర ఇతరత్ర సామాగ్రి నిర్ణిత ధరలకే లబ్ధిదారులకు చేరేలా తగు తీసుకోవాలన్నారు. జడ్పీహై స్కూల్‌కి వెళ్లి ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మొగుళ్ళ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి, ఆర్ఐ ఆంధ్రయ్య, ఏఎస్ఐ రాజయ్య, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, వ్యవసాయ, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మండల సమస్యలపై తహసిల్దార్‌కు వినతి

తరిగొప్పుల, ఆగస్టు 26 ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తరిగొప్పుల మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనగామ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు శోభనబోయిన శివరాజ్ యాదవ్‌తో కలిసి తహసిల్దార్ మొగుళ్ళ మహిపాల్ రెడ్డికి మంగళవారం మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాలు ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్ భవనాలు ఇప్పటివరకు సొంత భవనాలుగా లేక అద్దె ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్నారని, అదేవిధంగా మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలంలో ఇటీవల దొంగల బీభత్సంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, కాబట్టి నిఘా నేత్రాలను సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా అర్హులైన ఇల్లులేని పేద వారందరికీ ఇందిరమ్మ ఇల్లుఇవ్వాలన్నారు. మండలానికి సంబంధించిన అన్ని గ్రామ పంచాయతీలకు లింకు రోడ్లు నిర్మించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు ఏడెల్లి రామ్ నర్సింహారెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శులు పబ్బోజు రాంబ్రహ్మ చారి, కొన్నెరాజు, మూడవత్ రాజునాయక్, కావటీ రాజు, రాజశేఖర్, బెల్లం రమేష్, జిలసతీష్, రాజుయాదవ్, అనిల్ నాయక్, అంకం నాగభూషణం, సంపత్ రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఏబీవీపీ నిరసన

జనగామ టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని స్థానిక జనగామ పట్టణంలోని ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు తోట హృతిక్ సాయి మాట్లాడుతూ తెలంగాణ విద్యారంగం నిర్వీర్యం అవుతున్న కూడా కనీసం పట్టించుకునే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. ముఖ్యంగా 90శాతం ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులు ఫీ రియింబర్స్మెంట్ స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుతున్నారని, వాటిని విడుదల చేయకపోవడంవల్ల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని, సర్టిఫికెట్ తీసుకోలేక, కొత్త అడ్మిషన్స్ పొందలేక నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం గురుకులాల పిల్లలకు సరైన ఆహారం పెట్టలేకపోతుందని, ఫుడ్ పాయిజన్ వల్ల గురుకులాల్లో మరణమృదంగం మోగుతున్నా కూడా సిగ్గులేని ప్రభుత్వం స్పందించడంలేదంటే పేద విద్యార్థుల ప్రాణాలపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. అదేవిధంగా 40వేలకోట్లు విద్యారంగానికి కేటాయించానని చెప్పుకుంటున్న మీరు, ఆ నిధులు ఎక్కడికి వెళ్ళాయో చెప్పాలన్నారు. స్టాన్ఫోర్డ్, ఆక్స్‌ఫోర్డ్ చేసుడు దేవుడెరుగు గానీ, ముందు యూనివర్సిటీస్‌లో బోధనా, బోధనేతర సిబ్బందిని నియమించి, విశ్వవిద్యాలయాలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేయడానికి సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి దేశగానిసాయి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివార్ల మహేందర్, వట్టిపల్లి గణేష్, దేవులపల్లి నితీష్, సాగర్, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్ది ఆదర్శ పాఠశాలలో వనమహోత్సవం

**- మట్టి గణపతి విగ్రహాల తయారీ**

రఘునాథపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలంలోని వెల్ది ఆదర్శ పాఠశాలలో వనమహోత్సవంను మంగళవారం ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ మొక్కను నాటి ప్రారంభించారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు రెడ్, ఎల్లో, గ్రీన్, బ్లూ హౌసెస్ గా విడిపోయి 100కు పైగా మొక్కలు పాఠశాల బయట, లోపల నాటారు. వినాయక చవితి సందర్భంగా ఉపాధ్యాయులు కందగట్ల గణేష్, వసంత మాధురి, తుమ్మ రవి వ్యాయామ ఉపాధ్యాయులు సానబోయిన వాసుదేవ్ ఆధ్వర్యంలో పిల్లలు కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఎకో ఫ్రెండ్లీ క్యాంపెన్లో భాగంలో మట్టి గణపతి విగ్రహాలను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రమదేవి, శశికుమారి, మల్లంశ్రీధర్, కట్ట రాజు, దారం శ్రీను, మోహన్ రావు, షహానా సుల్తానా, మాలతి, లలిత, సౌజన్య ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ గణపతి

నర్సంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త




పట్టణానికి చెందిన మైక్రో ఆర్టిస్ట్ జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామోజు జయకుమార్ వినాయక చవితిని పురస్కరించుకొని సైనికుని రూపంలో సిందూరం రంగు టోపిని దరించి భారత త్రివర్ణ పతకాన్ని ఎగురవేస్తున్న సిందూర్ గణపతిని బ్రహ్మోస్ క్షి పణిని చేతబూనినట్టుగా మట్టితో చేసి వాటర్ కలర్స్‌తో తీర్చిదిద్ది పలువురును అబ్బురపరుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులనే పూజించాలంటూ గత పదిహేడు సంవత్సరాలగా విబిన్నమైన సూక్ష్మ గణపతులను తయారు చేసి ప్రజలను జాగృతం చేస్తున్న క్రమంలో పహల్గామ్ ఉగ్రదాడి కి బదులుగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజవంతమైనందుకు యావత్ భారత్ సంతోషం వ్యక్తం చేసిందని తెలిపారు. ఈసందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ వక్రబుద్ధిగల పాకిస్థాన్ కు వక్రతుండుడు సరైన గుణపాటం చెప్పాడని అన్నారు ప్రజలందరిని ఆ దేవదేవుడు చల్లగా చూడాలను వేడుకుంటున్నట్లు అందరు మట్టి గణపతులనే పూజించాలని జయకుమార్ కోరారు.

## విహార యాత్రకి బయలుదేరిన ఆర్టీసీ నర్సంపేట డిపో విశ్రాంత ఉద్యోగులు

నర్సంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో వన్ డే టూర్ ప్యాకేజీ లో భాగంగా నర్సంపేట డిపో విశ్రాంత ఉద్యోగులు ఉదయం 6గంటలకు డీలక్స్ బస్సులో నర్సంపేట నుండి మల్లూరు హేమాచల లక్ష్మీ ృ నర్సింహా స్వామి టెంపుల్, వాజేడు బొగత జలపాతం, లక్నవరం, మేడారం దర్శనం చేసుకునేందుకు నర్సంపేట డిపో నుండి బయలుదేరి వెళ్లారు. ఇట్టి సదావకాశం కల్పించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ృకి డిపో విశ్రాంత ఉద్యోగులు ధన్యవాదములు తెలియజేసారు.




## మట్టివినాయకులనే పూజిద్దాం

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

జనగామ టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :



భక్తులు వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి గణపతి ప్రతిమలను పూజకు వినియోగించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ కోరారు. మంగళవారం పట్టణంలోని నెహ్రూపార్కు వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సరఫరా చేసిన మట్టి విగ్రహాలను మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ భక్తులకు పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండోర్ నగరంలో శానిటేషన్ బాగుంది

## మంత్రి ఆదేశాలతో ఖమ్మం నగరంలో అమలుకు ప్రణాళిక

## విలేకరుల సమావేశంలో మేయర్ నీరజ




**ఖమ్మం కార్పోరేషన్ ఆగస్టు 26 ప్రభాత వార్త**

ఖమ్మం నియోజకవర్గ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అమలు చేస్తున్న ఆధునిక మునిసిపల్ సేవలపై అధ్యయనం కోసం మేయర్ నీరజ డిప్యూటీ మేయర్ ఫాతిమా, కార్పొరేటర్లు ,మున్సిపల్ అధికారులు ఇండోర్ నగరాన్ని సందర్శించారు. ఈ నేపథ్యంలో నగరంలో పరిశీలించిన విషయాలపై మేయర్ నీరజ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు వినూత్న కార్యక్రమాలు, సాంకేతిక పద్ధతులు, శుభ్రతపారిశుధ్య మోడళ్లను విలేకరులకు వివరించారు. ఇండోర్ నగరంలో 35 లక్షల జనాభా 84 డివిజన్లు 22 జోన్ల లతో విస్తరించి ఉందని మేయర్ తెలిపారు .డోర్‌టుడోర్ కలెక్షన్, వెస్ట్ సెగ్రిగేషన్, డంపింగ్ యార్డుల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన పొందినట్లు తెలిపారు.ఆధునిక వాహనాలు, సి.ఎన్.జి. ఆధారిత వాహనాల వినియోగం, డిజిటల్ మానిటరింగ్ సిస్టమ్ అమలుపై సమీక్షి ంచారు.ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్, వేర్వేరు జోన్లలో శుభ్రత పర్యవేక్షణ, స్మార్ట్ టెక్నాలజీ వినియోగం వంటి అంశాలపై విస్తృత సమాచారం సేకరించారు.ఇండోర్ స్మార్ట్ సిటీ మోడల్‌లో భాగంగా 22 జోన్లలో అమలు చేస్తున్న సిస్టమ్‌లు, సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూమ్, డాష్‌బోర్డ్ ఆధారిత మానిటరింగ్ వ్యవస్థ బాగుందన్నారు.మంత్రి ఆదేశాలకు ఖమ్మం నగరంలో అమలుకు ప్రణాళిక "ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అమలు చేస్తున్న ఆధునిక వ్యర్థ నిర్వహణ విధానాలు ఖమ్మంలో కూడా అమలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. డోర్‌టుడోర్ కలెక్షన్‌లో శాతం పెంపు, ఆధునిక సాంకేతికత వినియోగం, ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ వంటి పలు అంశాలను ఖమ్మం నగరంలో కూడా త్వరలో ప్రారంభించడం జరుగుతుంది ఇందుకు నగర ప్రజలుసహకరించాలన్నారుడిప్యూటీ మేయర్ ఫాతిమా మాట్లాడుతూ.. "ఈ విజిట్ ద్వారా పొందిన అవగాహన ఆధారంగా ఖమ్మం నగర శుభ్రత మరియు పారిశుధ్య ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటాం. సిబ్బందికి ప్రత్యేక శిక్షణలు, ఆధునిక పరికరాలు, మరియు మానిటరింగ్ సిస్టమ్‌లు ప్రవేశపెడతాం" అని పేర్కొన్నారు.ఈ సందర్శనలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలోని అధికారులు కూడా పాల్గొని, వివిధ విభాగాధిపతులతో చర్చలు జరిపారు. ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తమ అనుభవాలను పంచుకుని, అమలు చేసిన ఉత్తమ పద్ధతులపై సూచనలు ఇచ్చారు.ఈ అధ్యయన పర్యటన ద్వారా ఖమ్మం నగరంలో పారిశుధ్య సేవలను మరింత అభివృద్ధి చేసేందుకు కాంక్షి త చర్యలు తీసుకోవాలని గౌరవ మేయర్ గారు మరియు డిప్యూటీ మేయర్ గారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మేయర్ తో పాటు 49 వ డివిజన్ కార్పొరేటర్ దుద్దు కూరి వెంకటేశ్వర్లు, రెండవ డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, మున్సిపల్ రెవెన్యూ అధికారి యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

## - శేఖరంబంజర యూహెచ్‌సీని సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**పాల్వంచ టౌన్, ఆగస్టు 26 – ప్రభాతవార్త:**

వివిధ సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వైద్యులను ఆదేశించారు. మంగళవారం పాల్వంచ మండలం శేఖరం బంజర గ్రామంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను పర్యవేక్షించి, రోగుల రికార్డులు, రిజిస్టర్లు, ఔషధ నిల్వలు, వ్యాక్సిన్ భద్రత, ల్యాబ్ సదుపాయాలను నిశితంగా పరిశీలించారు.తనిఖీ సందర్భంగా వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సమయానికి మంచి వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించి, విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు. వ్యాక్సిన్ నిల్వ ఫ్రీజర్‌ను స్వయంగా పరిశీలించి కోల్డ్‌చెయిన్ సక్రమంగా నిర్వహించబడుతోందో లేదో తనిఖీ చేశారు. టీకా భద్రత విషయంలో ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా భవనంలోని పైకప్పు స్లాబ్ లీకేజీ సమస్యను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు తక్షణ మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలను కల్పించాలన్నారు.జిల్లాలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు నమ్మకమైన వైద్యసేవల కేంద్రంగా మారాలని, వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ప్రభుత్వ వైద్యసేవలను మరింత విశ్వాసంతో వినియోగించుకోవాలని ఆయన కోరారు.అదేవిధంగా, జిల్లాలో ఆరోగ్య సేవల మెరుగుదలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలోనూ ప్రాథమిక వైద్య సదుపాయాలు మెరుగుపరిచి, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలన్నారు.ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట డాక్టర్ కృష్ణకుమారి, పి హెచ్ ఓ శ్రీనివాస్, ఎల్ టి శృతి, స్టాఫ్ నర్స్ రాములమ్మ, ఫార్మాసిస్ట్ లలిత, మెడికల్ అసిస్టెంట్ సుధాకర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలు

## - పంపిణీ చేసిన డీఎస్పీ సతీష్‌కుమార్

**పాల్వంచ టౌన్, ఆగస్టు 26 – ప్రభాతవార్త:**

గాంధీ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మట్టి వినాయక విగ్రహాలు, వ్రతకల్పము పుస్తకములు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ సతీష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గాంధీ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో ఇంత చక్కటి కార్యక్రమం చేయడం, నేను ప్రారంభించడం చాలా ఆన ందంగా ఉందని, ఎందుకంటే యూత్ వినాయక మట్టి ప్రతిమలు, వినాయక వ్రతకల్పము పుస్తకములు పంపిణీ చేయడం జరుగుతుంది రోజుల్లో అందరూ ప్లాష్ ఆఫ్ పారిస్ గణేశుని తీసుకొని నిమజ్జనం చేస్తున్నారు. దానివల్ల నీరు కలుషితమై ఎక్కువగా అనారోగ్యం క్యాన్సర్ వంటి జబ్బులు వచ్చే అవకాశం ఉంది. ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో ఇంతటి చక్కటి కార్యక్రమం నిర్వహించినందుకు యూత్ పిల్లలకు శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం వినాయక చవితి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజులు జరిగే నవరా త్రులను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతా వరణంలో నిర్వహించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో గాంధీ ఫౌండేషన్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ శ్రీనివాసరావు శ్రావణ్ కిరణ్ సంగ్లోత్ రంజిత్ నవీన్ మీరావలి ప్రమోద్ ప్రవీణ్ ఉదయ్ కృష్ణ సదానందం తదితరులు పాల్గొన్నారు

# నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 8 మంది దళ సభ్యులు లొంగుబాటు

## - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 26 – ప్రభాతవార్త:**

జిల్లా పోలీసులు, 81, 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ పజ్రల అభివద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా ఒంగిపోయిన సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్‌శాఖ కల్పిస్తునర్న సదుపాయాల గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలో పనిచేస్తున్న 8 మంది నిషేదిత మావోయిస్టు పార్టీ సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడుతూ... జిల్లా పోలీసులు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యకమ్రం ద్వారా ఈ సంవత్సరం జనవరి నుంచి ఇప్పటి వరకు 314 మంది మావోయిస్టు దళ సభ్యులు వివిధ హోదాల్లో డీవీసీఎంలు 4, ఏసీఎంలు 21 మంది, పీఎంలు 40 మంది, మిలీషియా సభ్యులు 116 మంది, పీఆర్‌సీ మెంబర్లు 35 మంది, డీఏకేఎంఎస్, కేఏఎంఎస్‌లు 47 మంది, సీఎన్‌ఎం మెంబర్లు 30 మంది, జీఆర్‌డీ మెంబర్లు 21 మంది జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందడం జరిగిందని అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్లు, వైద్యశాలలు, పాఠశాలలు, తాగునీటి, విద్యుత్ సౌకర్యాలు లాంటి చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, ప్రతీ మారుమూల గిరిజన ప్రాంతానికి నాణ్యమైన విద్య, వైద్య సౌకర్యాలు కల్పించడానికి పోలీస్‌శాఖ కృషి చేస్తుందని అన్నారు. భద్రాద్రి జిల్లా నుంచి ప్రస్తుతం 5 మంది సభ్యులు మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం నుంచి 81 మంది ఉన్నారని, తెలంగాణ పోలీస్‌శాఖ, భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల తరపున మావోయిస్టు పార్టీలో సభ్యులుగా పనిచేస్తున్న వారు, మావోయిస్టు పార్టీని వీడి ఇకపై వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన 8 మంది సభ్యులకు తక్షణ సహాయం కింద ప్రతీ ఒక్కరికీ రూ.25 వేల చొప్పున మొత్తం రూ.2,00,000 నగదును అందించారు. తదుపరి వారి ర్యాంకుల వారీగా మిగతా నగదును ఆధార్ కార్డులు, బ్యాంకు అకౌంట్స్ వచ్చిన తర్వాత వారి బ్యాంకు ఖాతాల్లో మిగతా మొత్తం ను చెక్కుల రూపంలో జమ చేయబడుతుందని అన్నారు. లొంగిపోయిన వారిలో చత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజీపూర్ జిల్లాకు చెందిన వెట్టి సోందా, ముచాకి లక్ష్మీ, ఓఎం లక్ష్మణ్, పోడియం కోసా, మెడం కకోసా, మడవి నందు, ఓరం సోముడు, మడవి ఊరా ఉన్నారు.

# మట్టి వినాయకులను తయారు చేద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

## న్యూఇరా జాన్సన్ కిడ్స్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**ఖమ్మం విద్యా విభాగం, ప్రభాతవార్త**



మట్టి వినాయకులను తయారు చేసి, పర్యావరణాన్ని రక్షి ంచాలని న్యూఇరా జాన్సన్ కిడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జాన్సన్ కిడ్స్ పాఠశాలలో ముందస్తుగా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యార్థులు మట్టి వినాయకులను తయారుచేసి,ప్రకృతికి ఏ విధమైన హానీ కలగకుండా పర్యావరణాన్ని రక్షి ంచాలన్నారు. అనంతరం మట్టి గణపతి ప్రతిమలను విద్యార్థులకు అందజేశారు. కాగా ఈ సందర్భంగా విద్యార్థులు ధరించిన సాంప్రదాయ దుస్తులు చూపరులను ఆకటుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని కాపాడుకోవాలి

చెన్నారావుపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త



మట్టి విగ్రహాలను రూపొందించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని మండలంలోని ఉప్పరపల్లి పాఠశాల హెచ్‌ఎం జయ అన్నారు. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారు చేశారు. వాటి వద్ద విద్యార్థులు ఉపాధ్యాయులు పూజలు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ వివిధ రకాల రసాయనిక రంగులతో ఎన్నో అనర్థాలు ఉంటాయన్నారు. ప్రకృతికి సహజ సిద్ధంగా ఉండే మట్టి వినాయకులను పూజించడం ఎంతో మంచిదన్నారు. దీనిపై విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునిత, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మొగిళి, సుందర్, మాధవి, సంతోష్‌కుమార్, రమాదేవి, స్వప్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పాట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త




రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని రైతు వేదికలో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వుడు బ్యాంక్ ఆఫన ఇండియా సహకారంతో మంగళవారం సైబర్ నేరాలు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తాము ఉపయోగించే మొబైల్‌ఫోన్‌లలో వచ్చే వివిధ రకాల మెసేజ్‌లను చూడకూడన్నారు. అందులోనే ఎన్నో మోసాలు ఉంటాయన్నారు. ఆధారం లేకుండా ఆన్‌లైన్‌లో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు చేయవద్దన్నారు. అలాగే బ్యాంకు ఖాతాలో సైతం నేరగాళ్లు హ్యాక్ చేసే పరిస్థితి వచ్చిందన్నారు. వీటి పట్ల వెంటనే అప్రమత్తమై పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం తిలక్, ఏఈవో శశికుమార్, పోలీస్ సిబ్బంది రామకృష్ణ, క్రాంతి, సాయికృష్ణ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు శ్రీలత, సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ రమేష్, కీర్తన, బ్యాంక్ అడ్వయిజర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 26, ప్రభాతవార్త



పర్యావరణా న్ని పరిరక్షించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం జడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌లో మంగళవారం మట్టి గణపతి విగ్రహాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతి విగ్రహాలను తయారు చేయడం వల్ల ఎలాంటి హాని జరగదన్నారు. తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాడానికి రాభోయే తరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులంతా మట్టి గణపతులను తయారు చేసే విధానంలో ఎంతో నైపుణ్యాన్ని కనబర్చడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు మట్టి గనపతి విగ్రహాన్ని పెట్టుకోవాల న్నారు. ఈ నెల 27న గణపతి పండుగ సందర్భంగా మట్టి గణపతి విగ్రహాన్ని తయారు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు సుశీల, విజయలక్ష్మి, సునిత, మహేష్, సంధ్యారాణి, జుమ్మిలాల్, కిరణ్‌కుమార్, లీలావతి, రజిని, కరుణ, శ్రీనివాస్, పీడీ ఐలయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

చెన్నారావుపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త

తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని చెరువుకొమ్ముతండా గ్రామశివారు బోడతండా వాసులు అలాగే బిఆర్ఎస్ సోషల్‌మీడియా ఇంచార్జి బోడ మురళీనాయక్ అన్నారు. బోడతండాలో రాత్రి పూట విద్యుత్ కోతలు జరుగుతున్నాయన్నారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో రాదో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో దోమలు కుట్టడం వల్ల ఎంతో మంది అనారోగ్యానికి గురువుతున్నారన్నారు. రాత్రి పూట బయటికి వెళ్లాలంటేనే బయపడాల్సి వస్తుందన్నారు. ఈ ప్రాంతంలో విధులు నిర్వహించే విద్యుత్ లైవ్ ఇన్‌స్పెక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడన్నారు. పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. దీంతో సంబంధిత శాఖాధికారులు స్పందించి చర్యలు తీసుకొని విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు.

## వాగ్ధానాలు నెరవేర్చడంలో పాలకులు విఫలం

దుగ్గొండి, ఆగస్టు 26, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు తోటకూరి రాజు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేవంలో ఆయన పాల్గొని రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలిచారన్నారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ పరిపాలనలో ఎన్నడు రైతులు యూరియా కోసం సొసైటిల వద్ద నిలబడలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ గత 40 సంవత్సరాలుగా పరిపాలించి ఈ నాడైనా ఒక్క రూపాయి నష్టపరిహారం ఇచ్చిన చరిత్ర లేదన్నారు.

## వినాయక మండపాలకు అనమతులు తీసుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 26, ప్రభాతవార్త



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల పాలకులకు ఆన్‌లైన్ ద్వారా అనుమతి తప్పనిసరి తీసుకోవాలని స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం పోలిస్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రుల పట్ల పర్మిషన్ తీసుకున్న వారు ప్రతి విగ్రహానికి ఒక్క ఆర్గనైజర్ 24/7 ప్రత్యేకంగా ఉండాలన్నారు. విద్యుత్ కనెక్షన్ సంబంధించి ఆ శాఖతో అనుమతి పొందాలన్నారు. డీజేలు ఉపయోగించకుండా స్కూల్, హాస్పిటల్ ప్రదేశాలలో 50 డెసిమల్ సౌండ్ ఉపయోగిస్తే సాదారణ ప్రదేశాల్లో 55 డెసిమల్ సౌండ్ వాడాలన్నారు. విగ్రహ ప్రదేశాల్లో మద్యం సేవించి అసాంఘీక కార్యక్రమాలు చేపట్టకూడదని అన్నారు. కమ్యూనిటీ పార్టీలకు విరుద్ధంగా పాటలు పెట్టుకోకూడదన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లాఅండ్ ఆర్డర్‌కు ఇబ్బంది కలిగించకుండా నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలన్నారు.

## సురచిత కుటుంబానికి న్యాయం చేయాలి

నర్సంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన సబ్‌జైలు ఖైదీగా ఉండి మృతిచెందిన పెండ్యాల సుచరిత కుటుంబానికి న్యాయం చేయాలని ఎంఎస్‌పి పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ సత్యశారదకు వినతిపత్రం అందించారు. సుచరిత మరణంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని ఆమె మరణాన్ని హత్యగా భావించి జైలర్ లక్ష్మిశృతిపై హత్య కేసు నమోదు చేయాలన్నారు. సుచరిత కూతురుకు నివాస స్థలంతో పాటు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని, 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎంఎస్‌పి పార్టీ ఆంధ్రరాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి వైకె డా.విశ్వనాథ్‌మాదిగ, జాతియ నాయకుడు వంగూరి ఆనందరావు మాదిగ, వేల్పుల సూరన్న, జిల్లా అధ్యక్షుడు కెల్లపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ, తడుగుల విజయ్‌మాదిగ, గట్ల రాజశేఖర్‌మాదిగలు పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి ఉత్సవాలు

పర్వతగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి ఉన్నత పాఠశాలలో వినాయక చవితి ముందస్తు ఉత్సవాలను విద్యార్థులతో మట్టితో చేయబడిన గణేష విగ్రహాలను పూజించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని రక్షి ంచాలని విద్యార్థులు ఈ నవరాత్రులను వృధా చేయకుండా భక్తి భావంతో పాటు చదువు పట్ల కూడా శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ విగ్రహాలను తయారుచేసిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు అన్ని రంగాల్లో ముందుండాలి

పర్వతగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త



పర్వతగిరి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం, మథర్ థెరీస జన్మదినం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి స్వేరోస్ పర్వతగిరి మండల అధ్యక్షుడు ఎద్దు రాహుల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ వారు ఎం ఎల్ టి (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) విద్యార్థులకు ఉచితంగా 80 నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొందరు మహిళా సిఆర్‌టిలకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నవీన్ కుమార్ లు మాట్లాడుతూ అమ్మాయిలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. పురుషులతో సమానంగా సమాజంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలనీ మరియు ఎన్ని అవరోధాలు ఎదురైనా ఎదుర్కొంటూ నిలబడి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. స్వేరోస్ నాయకులు మాట్లాడుతూ చదువు ఒకటే జీవితాన్ని మార్చే ఏకైక ఆయుధమని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి సీనియర్ ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు స్వేరోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, అధికార ప్రతినిధి గారే జయరాజ్ జిల్లా నాయకులు బానోత్ రమేష్ మండల నాయకులు జయపాల్, నవీన్, విజయ్, వినోద్ కుమార్ అల్తాఫ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## విస్డం పాఠశాలలో వినాయక చతుర్ధి వేడుకలు

పర్వతగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త

మండల కేంద్రములోని విస్డం పాఠశాలలో ముందస్తు వినాయక చతుర్థి వేడుకలను విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య వేడుకగా జరుపుకున్నారు.పాఠశాల విద్యార్థులు 80 మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహనకు, సృజనాత్మకతను పెంపొందించుటకు మరియు సహపాఠ్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేటట్లు చేయడం కొరకు విద్యార్థుల చేత గణపతి మట్టి విగ్రహాలను తయారు చేపించామని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మట్టి విగ్రహాల యొక్క ప్రాముఖ్యతను తెలిపి, పర్యావరణానికి మేలు చేసే మట్టి విగ్రహాలను ఉపయోగించేలా చేయాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కాలుష్యం పెరిగి, హాని కలుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ అనుమాండ్ల దేవేందర్ విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుధాకర్, శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నెలవారి నేర సమీక్ష సమావేశం



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**

ములుగు జిల్లా కేంద్రంలోని సమావేశం మందిరంలో జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి,ఐపీఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో ఎస్పీ ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్, సస్పెక్ట్ షీటర్స్ గురించి ఆరా తీసి, వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉండాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు.వినాయక చవితి సందర్భంగా జిల్లాలో విగ్రహాలు ప్రతిష్టించే ప్రతి ఒక్కరు కూడా ఆన్లైన్ దరఖాస్తు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొనేలా చూడాలని అన్నారు. అలాగే విగ్రహాల ఏర్పాటు అనంతరం వాటిని జియో టాగింగ్ చేయాలని సూచించారు. మండపాలలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, నిమజ్జనం జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ కావలసిన ఏర్పాట్లు ముందుగానే చేయాలని సూచించారు.కోర్టులో ట్రయల్ లో ఉన్న కేసుల గురించి ఆరా తీసి, ప్రతి కేసులోను తప్పనిసరిగా సాక్షులకు,ముద్దాయిలకు సమన్లు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కోర్టు కానిస్టేబుల్ లు విధులు నిర్వహించాలని, అంతిమంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రతి కేసులోనూ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఫైల్ అప్డేట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.అదే విధంగా జిల్లాలో ఇసుక అక్రమ రవాణ పైన నిఘా ఉంచాలని అన్నారు. చెక్ పోస్టులలో సిబ్బందిని ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేస్తూ ఇసుక అక్రమ రవాణా ను కట్టడి చేయాలని ఆదేశించారు.సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు.యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు.ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వల్ల పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు.యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధి లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ కుమార్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ , సిఐ ములుగు సురేష్, సిఐ వెంకటాపురం రమేష్, సిఐ పస్రా దయాకర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వర రావు, ఎస్ఐ వెంకటాపూర్ రాజు, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూరునాగారం రాజ్ కుమార్, ఎస్ఐ మంగపేట సురేష్, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, ఎస్ఐ వాజేడు సతీష్ , ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, డిసిఆర్బి ఎస్సై జగదీష్, మరియు ఐటీ కోర్ టీం, డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

# సాయుధ దళ కార్యాలయం తనిఖీ.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**



వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం ములుగు జిల్లా సాయుధ దళ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం సాయిధ దళ కార్యాలయం పరిసరాలను, పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులందరినీ పిలిచి వారు నిర్వర్తిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత కార్యాలయాలు మొత్తం కలియ తిరిగి పరిశీలించారు.ఆ కార్యాలయాలకు వెళ్ళి రికార్డులను పరిశీలించి, ఆ కార్యాలయాలలో పనిచేసే అధికారులు,సిబ్బంది ఎప్పటికప్పుడు రికార్డులు పెండింగ్ లేకుండా పని పూర్తి చేయాలని ఆదేశించారు.బిడి టీం కార్యాలయాన్ని సందర్శించి జిల్లాలో ఉన్న అత్యాధునిక పరికరాల గురించి, వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. బీడీ టీం సభ్యులు తమ విధులను అనుక్షణం అప్రమత్తత కలిగి ఉండాలన్నారు.మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం ను సందర్శించి, అందులో పనిచేసే అధికారులు,సిబ్బంది వివరాలు ఆరా తీశారు. జిల్లాకు కేటాయించిన వాహనాల గురించి, వాటి పనితీరుపై సమీక్ష చేశారు.స్నిబ్బది ప్రతీ ఒక్కరిని విడివిడిగా వారు నిర్వహించే విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి వ్యక్తిగత సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఈ తనిఖీల కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్, అడిషనల్ ఎస్పీ సదానందం, ఆర్ ఐ లు స్వామి,సంతోష్,వెంకటనారాయణ, తిరుపతి, ఆర్ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు జిపిలో నకిలీ సర్టిఫికెట్ల బాగోతం

**రికార్డులో పేరు లేకున్నా ధ్రువపత్రం జారి ఎలా..?**
**పైకం ఇస్తే ఏ పత్రమైన జారీ చేస్తారా..?**
**కాసులకు కక్కుర్తి పడి లేనిది ఉన్నట్టుగా చిత్రీకర**
**విచారణ చేపడితే వాస్తవ విషయాలు**
**మరిన్ని వెలుగులోకి సమాచార హక్కు చట్టం**
**పిర్యాదు దారుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్**



**ములుగు, ఆగస్టు 26, ప్రభాతవార్త :** చేతిలో అధికారం ఉందంటే చాలు ఎలాంటి పనైనా,ఎంతటి విషయం అయినా చాలా అవలీలగా ఆ పని చేయచ్చు.చట్టంతో కూడిన పనైనా చుట్టం లాగా చేయాల్సిందే. అది పంచాయతీ అధికారా...లేక రెవిన్యూ అధికార అనేది కాదు, పైకం కనపడితే అంతే ఒరిజినల్, నకిలీ అనే తేడా లేకుండా సర్టిఫికెట్ లను ఇవ్వడం ఆనవాయితీగా మారుతుంది. ఇంత గొప్ప కార్యం జిల్లాలోని ములుగు గ్రామ పంచాయతీ లో ఆలస్యంగా వెలుగు చూసిన వైనం.2019 సంవత్సరంలో నాటి పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది తో కలిసి చేసిన నిర్వాహకంపై జిల్లా ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.రికార్డులో లేకున్న ఇంటి ధ్రువీకరణ పత్రం జారీజిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ( నాటి గ్రామ పంచాయతీ)ఏర్పడక ముందు 2019 సంవత్సరంలో జిల్లా కేంద్రానికి చెందిన మహిళ గ్రామపంచాయతీ కార్యాలయం సంప్రదించి తమపై ఉన్న ఇంటిపై ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని కోరగా, స్పందించిన నాటి పంచాయతీ కార్యదర్శి రికార్డులను పరిశీలించి అందులో పేరు లేకున్న ఉన్నట్లుగా చిత్రీకరించి, సదర్ మహిళపై ఇంటి నెంబర్ తో కూడిన ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. దీంతో సదర్ మహిళ ఆ ధ్రువీకరణ పత్రం తో ఇంటిని తన భర్త పేరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేపించారు. అసలు గ్రామపంచాయతీ రికార్డులలో పేరు లేకున్న ,ఎటువంటి శిస్తు కట్టకున్న, రికార్డులో ఉన్నట్టుగా నాటి పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరణ పత్రం ఇవ్వడంపై జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. చేతిలో అధికారం ఉంటే లేనిది ఉన్నట్టుగా ఉన్నది లేనట్టుగా చిత్రీకరించవచ్చు అని చెప్పడానికి ఈ సంఘటననే నిదర్శనంగా చెప్పవచ్చు. సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి ములుగు గ్రామపంచాయతీ లో సర్టిఫికెట్ల జారి లో నిబంధనలు ఉల్లంఘించి ధ్రువపత్రాలను జారీ చేశారని మల్లంపల్లి కి చెందిన యువకుడు తోటకూరి శ్రీకాంత్ సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని కోరగా అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2019 సంవత్సరంలో కార్యదర్శి, సిబ్బంది సహకారంతో గ్రామపంచాయతీ రికార్డులలో నమోదు కాని పేరు పై ఇంటి ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినట్లుగా వెల్లడైంది. ఈ క్రమంలో వెలుగులోకి వచ్చింది ఒకటే అయినప్పటికీ గ్రామపంచాయతీలో జరిగిన ధ్రువీకరణ పత్రాలు కావచ్చు లేక ఇంటి అనుమతి పత్రాలు ఇవ్వడంలో ఇలాంటి అవకతవకలు జరిగాయని తెలిపారు.ఈ విషయాలపై జిల్లా యంత్రాంగం దృష్టి కేంద్రీ కరించి పూర్తిస్థాయిలో విచారణ జరిపితే వాస్తవ విషయాలు వెలుగులోకి వస్తాయని శ్రీకాంత్ తెలిపారు. పైకం ఇస్తే ఏ పత్రమైన జారీ చేస్తారా..? ధ్రువీకరణ పత్రాలు కావాలంటే పైకం ఇవ్వాల్సిందే. అది రికార్డులో ఉన్నదైతే ఒక బేరం, లేకుంటే మరొక బేరం మాట్లాడుకుని పని జరిపించాల్సిందే అందుకు ములుగు గ్రామపంచాయతీ అడ్డగా మారిందన్న ఆరోపణలు కోకొల్లలుగా వెల్లువెత్తుతున్నాయి. పని కావాలంటే పైసలు కొట్టు పత్రాలు పట్టు అన్నట్టుగా ములుగు గ్రామపంచాయతీ అడ్డగా మారిపోయిందని ఆరోపణలు పెద్ద ఎత్తున వినపడుతున్నాయి.




## మట్టి గణపతి విగ్రహాల గోడపత్రికల ఆవిష్కరణ

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**



వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుచున్నాయని, అందుచే కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. జిల్లా కలెక్టర్ మంగళవారం తన కార్యాలయంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జితో కలసి వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్యావరణం పై అవగాహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన, మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టితో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, కాలుష్య నియంత్రణ మండలి ఏఈ ఎం.సుభాష్ నాయక్ పాల్గొన్నారు.

## యూరియా కొరకు రైతులు ఆందోళన చెందవద్దు.

**సురేష్ కుమార్,జిల్లా వ్యవసాయశాఖ అధికారి.**

**గత సంవత్సరం ఈ సమయానికి 10వేల20 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా.**

**ఈ సంవత్సరం ఈ సమయానికి 10 వేల 750 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**



కొద్దిరోజులుగా జిల్లాలో యూరియా కొరకు, ఎరువుల సరఫరా కేంద్రాల వద్ద రైతులు బారులు తీరుతున్నారు. ఈ ఘటనలపై రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలో గత సంవత్సరము ఈ సమయానికి 10 వేల 20 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేయటం జరిగిందన్నారు.ఈ సంవత్సరము ఇప్పటివరకు 10 వేల 720 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయటం జరిగిందన్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సూచనలతో ములుగు జిల్లాకి గురువారం(2025 ఆగస్టు 27) న 500 మెట్రిక్ టన్నుల యూరియా,(2025 ఆగస్టు 31) న 500 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులోకి వస్తుందన్నారు.4,000 మెట్రిక్ టన్నుల యూరియా సెప్టెంబర్ నెలలో ములుగు జిల్లాలో రైతులకు అందుబాటులోకి రానుందన్నారు.రెండు మూడు రోజుల వ్యవధిలోనే జిల్లా రైతాంగానికి సరిపడినంత యూరియా అందుబాటులోకి వస్తుందని,రైతు ఎవరూ యూరియా కొరకు ఆందోళన చెందవద్దన్నారు. వ్యవసాయ శాఖ పరంగా రైతులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వ్యవసాయశాఖ అధికారి.సురేష్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రభాత వార్త వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు చెరుకూరు మురుమూరు గ్రామాలకు చెందిన వ్యక్తులు అనారోగ్యం పాలై ఆసుపత్రిలో అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి ఆర్థికంగా నష్టపోయిన రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద నిధులు మంజూరు చేయగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన లబ్ధిదారులకు వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. పేరూరు గ్రామానికి చెందిన ఎస్.కె నసీమా కు ఒక లక్ష ముప్పై రెండు వేలు,చెరుకూరు గ్రామానికి చెందిన కాకర్లపూడి లావణ్య కు అరవై వేలు,మురుమూరు గ్రామానికి చెందిన బోదెబోయిన చంద్రశేఖర్ కు ముప్పై ఏడు వేలు రాంపురం గ్రామానికి చెందిన ఇస్తారికి ముప్పై ఆరు వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా విక్రాంత్ మాట్లాడుతూ అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా నష్టపోయిన వ్యక్తులకు ప్రతినెల ప్రతి మండలానికి ఐదు లక్షల రూపాయలు కేటాయించడం జరుగుతుందని దీనిలో భాగంగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క



భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చొరవ తో లబ్ధిదారులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా నష్టపోయిన వ్యక్తులు సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకోవాలని ఆయన కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు,మైనార్టీ నాయకులు ఖాజా వలి, చెన్నం శ్రీను, పసుల లక్ష్మణ్, చెన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు

## మండలంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** సీఎం సహాయ నిధి చెక్కులను మండలంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ గ్రామాలలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అధ్యక్షతన మంగళవారం నాడు చల్వాయి, గోవిందరావుపేట, పసర, బుస్సాపూర్, గాంధీనగర్ లక్నవరం గ్రామాలకి,ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు రాగా, లబ్ధిదారులకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ నేపథ్యంలో బేబీ సయ్యద్ షఫీ ఫాతిమా (1,75,000/),ఇల్లందుల స్వరూప,(37,500/)రూపాయలు, పైడాకుల ఉమ (30,000/)బత్తిని భీష్మ(35,000/) మాలోత్ రిషి (19,500/) యాస రామచంద్రారెడ్డి (30,000/ రూపాయలు, మిడిదొడ్డి రమాదేవి (12,500/) రూపాయలు, గోవిందరావుపేట గ్రామం,నిడుమోలు రామయ్య(25,000/) రూపాయలు, (1,00,000/) రూపాయలు, పసర గ్రామం లో మొత్తం తొమ్మిది మంది లబ్ధిదారులకు 4,64,500/ (నాలుగు లక్షల అరవై నాలుగు వేల ఐదు వందల రూపాయల) చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, దాసరి సుధాకర్, మద్దాలి నాగమణి, జెట్టి సోమయ్య, సీతారాంనాయక్, తేళ్ల హరిప్రసాద్, పులిగుజ్జు వెంకన్న,భూక్య సుమలత, ఏనుగు సునీత, చెప్పదండి వసంత, శాంత, బద్దంలింగారెడ్డి, గొంది కిరణ్, ఫంగ శ్రీను, భూక్య రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై దమ్ము చక్రాల ట్రాక్టర్లు నడవడంతో ద్వంసం ,,,!!

మేడారం (ప్రభాతవార్త ఆగస్టు 26)

రోడ్లపై దమ్ముచక్రాల ట్రాక్టర్లు నడవటంతో రోడ్లు పాడవుతున్నాయని ఆరోపనలు వస్తున్నాయి. ప్రజాప్రతినిధులు చూసి దమ్ముచక్రాలతో ట్రాక్టర్లను తిప్పవద్దని డ్రైవర్లకు చెప్పితె వినడంలేదంటున్నారు. ట్రాక్టర్ల డ్రైవర్లకు తెలిపినా చీమకుట్టినట్లు కూడలేకపోవడం ఏమాత్రం బాగాలేదన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం లక్షలాదిరూపాయలను వెచ్చించి రోడ్లను నిర్మిస్తె ఈ ట్రాక్టర్లు పోవడంతో రోడ్లుపగిలి పాడవుతున్నాయని, పలుగ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ంవిన్యూ అధికారులు పట్టించుకోవలసిన ఆవశ్యకత ఎంతైన ఉందంటున్నారు. దమ్ముచక్రాల ట్రాక్టర్ల పైచర్యలు చేపట్టి నియంత్రించాలని కోరుతున్నారు.ప్రతీరోజు కూలీలు నాట్లు వేసెందుకు ఇండ్లనుంచి రోడ్లకు వస్తున్నారు. రోడ్లుపగిలి నడవలేనివిధంగా ఉంటున్నాయని అంటున్నారు. అంతెకాకుండా రాళ్లుబయటకు వచ్చికాళ్లకు కుచ్చుకుంటున్నాయని కూలీలు ఆరోపిస్తున్నారు. రోడ్లునిర్మించిన కొద్దికాలనికె ఈట్రాక్టర్లు తిరిగి నాశనం అవుతున్నాయి.

## మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడండి

నర్సాపూర్ జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని నర్సాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాల తయారీపై ప్రత్యేక కార్యక్రమం చేపట్టి విద్యార్థులు స్వయంగా సహజ మట్టి ఉపయోగించి వినాయక విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందడంతో పాటు పర్యావరణ పరిరక్షణ పట్ల చైతన్యం కలుగుతుందని అలాగే ప్రతి ఒక్కరూ పిఓపి విగ్రహాల బదులు మట్టి వినాయకులను మాత్రమే ప్రతిష్టించి, పర్యావరణానికి మేలు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏళ్ళ మధుసూదన్, వంక సాంబయ్య, లకావత్ జవహర్ లాల్, మెరుగు యాకయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జునురి రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ వ్యవసాయంపై అవగాహన సదస్సు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,




కన్నాయిగూడెం మండలంలో హెచ్డిఎఫ్ సి, వృత్తి ఆధ్వర్యంలో వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కేంద్రీకృత అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మండలంలో ఉన్న 14 గ్రామాల నుండి 150 మంది రైతులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఐపిఎం పద్ధతిలో పంటలు పండించటం మరియు బయోరిసోర్స్ సెంటర్ ఏర్పాటు చేసి రైతులకు బయోలాజికల్ ఎరువులు, పురుగుమందులు అందించటంతో పాటు భూమి ఆరోగ్యం,పంట ఆరోగ్యం, రైతుల ఆరోగ్యం పెంపొందించటానికి ఈ ప్రాజెక్ట్ ఉపయోగించబడుతుందన్నారు.ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, హెచ్డిఎఫ్సి రీజినల్ లీడ్ అమిత్ నాందేవ్ , హెచ్డిఎఫ్సి బ్యాంక్ జోనల్ హెడ్ కరుణాకర్ రెడ్డి,క్లస్టర్ హెడ్ రాజేష్ అరెలి , హెచ్డిఎఫ్సి సిఎస్ఆర్ మేనేజర్ ఆసియా,ఇతర అధికారులు వృత్తి నుండి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గిరిధర్ గౌడ్,సీనియర్ మేనేజర్ తహసీన ,వెంకటేశ్వర్లు,ప్రాజెక్టు మేనేజర్ మధుకర్,మండల వ్యవసాయాధికారి, గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు ఆఫీసర్లు, ఎంపీడీవో,ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.





## అన్ని శాఖల అధికారుల సమన్వయంతో గణపతి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 26:** గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జరుపుకోవాలని మండల ప్రత్యేక అధికారి రాంపతి అన్నారు .ఈ నెల 27 నుంచి నాలుగో తేదీ వరకు గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి కమిటీ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. పోలీస్ శాఖ తో పాటు రెవెన్యూ మత్స్యశాఖ ఇరిగేషన్ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతుందన్నారు. ముల్లకట్ట గోదావరి బ్రిడ్జి వద్ద ప్రత్యేక క్రేన్లను ఏర్పాటు చేసి నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు, ఈ కార్య క్రమంలో తాసిల్దార్ జగదీశ్వర్ ఎంపీడీవో శ్రీనివాస్,ఏ ఈ అశోక్, మండలాలపంచాయితీఅధికారులు, పంచా యతీ కార్యదర్శి రమాదేవి, బిల్ కలెక్టర్ సర్వ వెంకయ్య, గ్రామ పెద్దలు ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు ,అల్వాల శ్రీనివాస్ పెండ్యాల ప్రభాకర్ కత్తెర శ్రీనివాస్ గౌస్ ఖలీల్ గణేష్బండారు లక్ష్మణ్ మండలాల్లోని గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు..

## రెండు ఇసుక లారీలు పట్టివేత

నకిలీ పత్రాలతో వస్తున్న లారీలను అదుపులో తీసుకున్న ఫారెస్ట్ అధికారులు.



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ప్తసర 163 వ జాతీయ రహదారి ఫారెస్ట్ చెక్ పోస్ట్ కాటా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సమయాన రామచంద్రపురం రిచ్ నుండి నకిలీ పత్రాలతో వస్తున్న రెండు లారీల గల నెంబర్ ( గిళీ 08 గీని 8869)(గిళీ 30గితి 3579) రెండు లారీలను సీజ్ చేశామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పంజాల భాస్కర్ అన్నారు.ఒక్కొక్క లారీ లో ఉన్న ఇసుక క్యూబిక్ మీటర్ల వ్యాల్యూ విలువ 1,89 000 రూపాయల రెండు లారీలు కలిపి ఇసుక విలువ మూడు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయల విలువ గల ఇసుక తరలిస్తున్నారని అన్నారు.పసర రేంజ్ పరిధిలోని కాటా చెక్ పోస్ట్ వద్ద మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి ఇసుకతో వెళ్తున్న లారీలను ఆపి తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేకపోవడంతో, నకిలీ పత్రాల లారీలు అని, ఫారెస్ట్ రేంజ్ అధికారి పంజాల భాస్కర్, ఎఫ్. ఎస్. ఓ. ఆదినారాయణ, ఎఫ్. డి.ఓ. రాజు ఆధ్వర్యంలో ఫారెస్ట్ బీట్ అధికారి, శోభ, బేస్ క్యాంప్ సిబ్బంది లారీలను స్వాధీనం చేసుకొని, రేంజ్ ఆఫీస్ కు తరలిస్తామన్నారు.

## గణపతి మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

పసర ఎస్సై అచ్చ కమలాకర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త** నేటి నుండి గణపతి నవరాత్రులు పండుగ సందర్భంగా గణపతి మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకో వాలని, పసర ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు. ఎస్సై మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో గణపతి మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, మండపాల దగ్గర ఎలాంటి మత ఘర్షణలు గాని, అల్లర్లు గాని,జరగకుండా ప్రత్యేకమైన శ్రద్ధ మండపాలు నిర్వహించే వ్యక్తులే చూసుకోవాలని, పెద్దపెద్ద స్పీకర్లు పెట్టి ప్రజలకు ఇబ్బంది గురి చేయరాదని, ప్రశాంత వాతావరణం లో వినాయక చవితి పండగ జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన గోవిందరావుపేట మండల వినాయక చవితి మండపాలను నిర్వహించే వ్యక్తులకు పసర ఎస్. ఐ. తెలిపారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

*రాయపర్తి ప్రభాకర్ ఆగస్టు 26*

మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్, రాయపర్తి పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీ తంగేళ్ల రవిచంద్ర అధ్యక్షతన మరియు శ్రీమతి తంగేళ్ళ ఉమాదేవి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశమును ఉద్దేశించి శ్రీ తంగేళ్ళ రవిచంద్ర మాట్లాడుతూ ప్రకృతి నుంచి తీసిన మట్టిని మళ్లీ ప్రకృతిలోనే కలిపేటట్లుగా మట్టి వినాయకులను తయారుచేసి పూజించాలని, సహజసిద్ధమైన రంగులనే వాడాలని, నీరు కాలుష్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉండాలని,కృత్రిమ రంగుల వినాయక విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయడం ద్వారా విషపూరితమైన రసాయనిక పదార్థాలు కలిసి చెరువులోని సకల జీవరాసులు మరియు పర్యావరణానికి ప్రమాదం ఏర్పడుతుందని సూచించారు. తదుపరి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన మట్టి వినాయకులను పరిశీలించి వారిని అనగా నవ్య శ్రీ, సాత్విక్, వర్షిత, రిత్విక్, సాద్విన్, రిషిత, సుశాంత్, త్రిపురేశ్వరి,సిద్ధార్థ్ ,నిత్యశ్రీ ,రిషి, తేజశ్రీ ,దేవాంష్,దీక్షిత, తన్మశ్రీ, రిషిక, వేదశ్రీ ,సహస్ర ,స్నితిక, మేఘన, సోనియా, రియానిక, నిత్యశ్రీ, రస్మిత, రిత్విక్, మొదలైన వారిని అభినందించి వారికి బహుమతులు అందజేసినారు.

## చేయూత పెన్షన్ దార్ల నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయండి



*ధర్మసాగర్ ఆగస్టు 26 (ప్రభాతవార్త):*

ఆగస్టు 28న స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో సిరిపురం గార్డెన్ లో జరిగే చేయూత పెన్షన్ దార్ల సదస్సు విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో ఎం ఆర్ పి ఎస్ మండల నాయకులు కురుసపల్లి కుమురయ్య మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం చేయూత పెన్షన్ దార్ల సమావేశం జరిగింది

## రైతులకు సరిపడా యూరియా ఇవ్వాల్సిందే

*పరకాల ఆగస్ట్ 26 (ప్రభాత వార్త)*

)రైతులకు సరపడా యూరియా సరఫరా చేయాలని, అక్రమ నిల్వలు అరికట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పరకాల పట్టణంలోని గ్రోమోర్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ రైతులకు యూరియాను అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు.రైతులు పడిగాపులు కాస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.పురుగుల మందులు కొంటేనే యూరియా అమ్ముతామని ఎరువుల దుకాణాల వారు నిబంధన విధిస్తున్నారన్నారన్నారు.రైతాంగం వరి, మొక్కజొన్న, పత్తి రకరకాల పంటలు వేసుకొని యూరియా కోసం రైతాంగం అనేక అవస్థలు పడుతున్న



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం నిమ్మకు నిరేత్తనట్లు గా వ్యవహరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొచ్చు ఈశ్వర్, బొజ్జ హేమంత్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపే దిశగా ఉపాధ్యాయుల బోధన ఉండాలి

*ధర్మసాగర్ ఆగస్టు (26 ప్రభాతవార్త):*

ధర్మసాగర్ మండల స్థాయి ఉపాధ్యాయుల టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా జిల్లా పరిషత్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి డాక్టర్ రామ్ దాన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు .ఈ మేళాను మండల తాహసిల్దార్ సదానందం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ బోధనలను విద్యార్థులు తమ రోజువారి ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించేలా కృత్యాధారాలతో చేయాలని అన్నారు. ఈ టి ఎల్ ఎం మేళాలో ధర్మసాగర్ మండలంలోని 26 పాఠశాల నుండి ఉపాధ్యాయులు పాల్గొని తెలుగు ఆంగ్లం గణితం పరిసరాల విజ్ఞానం విషయాలలో వారు తయారు చేసిన కృత్యాలను ప్రదర్శించారు

## మట్టి విగ్రహాలను ప్రతిష్టిద్దాం

*ప్రభాతవార్త సుబేదారి:*

టీ ఎన్ జి ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని టీ ఎన్ జి ఓస్ భవన్ వద్ద వినాయకుని మట్టి విగ్రహాలను ఉద్యోగులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలుగకుండా ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని విగ్రహాలను ప్రతిష్టించుకొని పూజలు చేసుకోవాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కోశాధికారి పనికెల రాజేష్,జిల్లా నేతలు సురేష్,రాజేష్ ఖన్నా,అశోక్, ,పృథ్వీ,శ్రీనివాస్,సునీత, రాజేశ్వర్ రెడ్డి,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా పోటీల్లో ఇండియన్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

*హసన్ పర్తి, అక్టోబర్ 26, ప్రభాతవార్త.*

హనుమకొండ జిల్లాలో నిర్వహించిన 6వ జిల్లా యోగాసన పోటీలలో హసన్ పర్తి మండలంలోని పెంబర్తి గ్రామ శివారులో గల ఇండియన్ హై స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారని ప్రిన్సిపాల్ ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి వాతావరణ పరిస్థితులను, ఆహారపు కలుషితాలను తట్టుకొని ఆరోగ్యంగా ఉండాలంటే విద్యార్థి దశ నుంచే క్రమం తప్పకుండా యోగాసనాలు చేసుకోవాలని తెలిపారు.

## మండల సర్వేయర్ అక్రమ సర్వేకు ఆరాటం

*హసన్ పర్తి, ఆగస్టు 26, ప్రభాతవార్త.*

హసన్ పర్తి మండల రెవెన్యూ కార్యాలయంలో మండల సర్వేయర్ గా పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగి భూములతో సంబంధంలేని వ్యక్తులను ప్రేరేపిస్తూ వారి ద్వారా ప్లాట్ ఓనర్లకు నోటీసులు ఇప్పించి ప్రైవేటు భూములు కొలుచుటకు అమితాసక్తిని చూపించడం పట్ల నిజమైన ప్లాటు ఓనర్లు బంబేలెత్తిపోతున్నారు. మండల కేంద్రంలో ఒకటవ డివిజన్ పరిధిలో గల ఎంప్లాయిస్ కాలనీ లో కొంతమంది ఉద్యోగులు కలిసి సుమారు 35 ఏళ్ల క్రితం కొంత భూమిని కొనుక్కొని ప్లాట్లుగా చేసుకొని కబ్జాపై ఉంటున్నారు. వారు కొనుగోలు చేసిన సర్వే నెంబర్ తో సంబంధం లేకుండా వక్క సర్వేనెంబర్ తో నోటీసులు తయారుచేసి ఉద్యోగస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. మంగళవారం కొంతమంది ప్లాట్ ఓనర్లకు రహస్యంగా నోటీసులు పంపించి గురువారం కొలతకు ఉండాలంటూ హుకుం జారీ చేశారు. ఎవరు ఫిర్యాదు చేశారంటే భూమితో సంబంధంలేని వ్యక్తుల పేర్లు చెప్పుతూ దాటేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఎంతో మంది రైతులు తమ భూములను కొలిచి హద్దులు నిర్ణయించాలని చాలన్స్ కట్టి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ పట్టించుకోని సర్వేయర్, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రైవేటు ప్లాట్లను కొలుచుటకు అమితాసక్తిని చూపడం వెనక రహస్యం ఏమిటోనని ప్లాట్ ఓనర్లు ప్రశ్నిస్తున్నారు ఒక సర్వే నెంబర్ ను కొలిచేటప్పుడు ఆ సర్వే నెంబర్ లో ఉన్న వ్యక్తులందరికీ నోటీసులు ఇవ్వకుండా కొంతమందికిచ్చి వారి ద్వారా సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు విన వస్తున్నాయి. మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రైవేటు ప్లాట్లను కొలిచే పనులను మానుకొని, ప్రభుత్వ భూములను, రైతుల భూములను కొలిచే పనులను సక్రమంగా నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండల సర్వేయర్ నిర్వహిస్తున్న విధుల పట్ల జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## పూర్వ ప్రాథమిక పాఠశాలల లో ఇన్స్ట్రక్టర్ మరియు ఆయాల నియామకాల ప్రకటన

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 26 :*

సమగ్ర శిక్ష క్రింద 202526 విద్యా సంవత్సరానికి హనుమకొండ జిల్లాలో ఎంపిక చేసిన 45 ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు మరియు ఆయాలు నియామకం కోసం అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడు తున్నాయి.ఇన్స్ట్రక్టర్ (ప్రీప్రైమరీ టీచర్) నెలకు రూ.8,000/ ఆయా (హెల్పర్) - నెలకు రూ.6,000/ (విద్యాసంవత్సరంలో 10 నెలలు గౌరవ వేతనం చెల్లించబడుతుంది)ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు ( కనీసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొంది ఉండాలి,ప్రీ ప్రైమరీ బోధనకు సంబంధించిన ట్రైనింగ్/ సర్టిఫికేట్ కలిగి ఉన్న వారికి మరియు బోధనలో అనుభవం ప్రాధాన్యత ఉంటుంది. ఆయాలకు కనీస విద్యార్హత 7వ తరగతి ఉత్తీర్ణత, చిన్నారుల సంరక్షణలో ఆసక్తి మరియు అనుభవం ఉంటే మంచిది అభ్యర్థి తప్పనిసరిగా హనుమకొండ జిల్లా నివాసి అయి ఉండాలి.ఎంపికలో అభ్యర్థులకు స్థానిక ప్రాధాన్యత ఈ క్రింది క్రమంలో ఇవ్వబడు తుంది:ఒకే గ్రామపంచాయతీ, ఒకే మండలం వారికి : నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థులు 18 నుండి 44 సం.ల మధ్య వయస్సు కలిగి ఉండాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయో సడలింపు వర్తిస్తుంది. ( ఎ స్సి, ఎస్టి, బి సి, ఇ డబ్ల్యూ ఎస్ వారికి 5 సం.లు, మాజీ సైనికులకు 3 సం., మరియు వికలాంగులకు 10 స్న.)అభ్యర్థులు తమ దరఖాస్తులను విద్యార్హతల జిరాక్స్ కాపీలతో సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయునికి సమర్పించాలి.దరఖాస్తు చేసుకునే చివరి తేదీ: 02.09.2025.నియామకం పూర్తిగా తాత్కాలిక గౌరవ వేతన ఆధారంగా 202526 విద్యా సంవత్సరానికి మాత్రమే ఉంటుంది.ప్రధానోపాధ్యాయులు అందిన దరఖాస్తులను మండల విద్యాశాఖ అధికారి ద్వారా జిల్లా విద్యా అధికారి కార్యాలయానికి పంపవలసి ఉంటుంది. వీటిని జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా పరిశీలించబడిఎంపికైన వారికి గౌరవ వేతనంతో పాటు శిక్షణా సదుపాయం కూడా కల్పించబడు తుంది.గుర్తించబడిన పాఠశాలల జాబితా కలెక్టరేట్, డీఈవో కార్యాలయం హనుమకొండ మరియు సంబంధిత పాఠశాలల్లో ఉంటుంది.

## సైనిక్ వెల్ఫేర్ ఆఫీసులో న్యాయ సేవలు క్లినిక్ ప్రారంభోత్సవం

*ప్రభాత వర్త సుబేదారి:*

హనుమకొండ వడ్డేపల్లి లోని సైనిక్ వెల్ఫేర్ ఆఫీస్ లోన్యాయ సేవల క్లినిక్ ను ప్రారంభించడం జరిగినది.ఈ న్యాయ సేవల క్లినిక్ లను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8 జిల్లాలలో ఒకేసారి వర్చువల్ గా ప్రారంభించడం జరిగినది. ఈ వర్చువల్ కార్యక్రమంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి సామ్ కోషి, హైకోర్టు న్యాయమూర్తి కే.లక్ష్మణ్ వర్చువల్ గా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు డాక్టర్ కే పట్టాభి రామారావు వి.బి. నిర్మలా గీతాంబ మరియు వరంగల్, హనుమకొండ జిల్లాల ఇతర న్యాయమూర్తులు వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్ పాండే, సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ సత్య శ్రీ, మాజీ సైనికులు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా 8 జిల్లాలలో ఈ న్యాయ సేవలు క్లినిక్లను సైనిక్ వెల్ఫేర్ ఆఫీసులలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

## మట్టి గణపతినే పూజిద్దాం,పర్యావరణాన్ని కాపాడుదాం

*. ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 26*

: స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ !! పీజీ కళాశాల (అటానమస్) హనుమకొండలో ఎన్. ఎస్.ఎస్ , బోటనీ , కెమిస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో మంగళ వారం కళాశాల విద్యార్థులతో పర్యావరణ హిత మట్టి గణపతులను తయారు చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ పర్యావరణ హిత మట్టి గణపతులను విద్యార్థులతో తయారు చేయించామని, రసాయనాలు లేకుండా మట్టితో చేసిన గణపతులను వాడటం వలన పర్యావరణానికి మేలు జరుగు తుందని ఈ విషయాన్ని సామాన్య ప్రజలకు తెలియ జేయడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని "మట్టి గణపతినే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అన్నారు.

## పాఠశాలలో వినా యక చవితి వేడుకలు

*ఐనవోలు,ప్రభాతవామ్మండల*

కేంద్రంలో గల పాత్ ఫైండర్ పాఠశాలలో మంగళ వారం భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు నిర్వహిం చారు.విద్యార్థులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు కలిసి గణపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం విద్యా ర్థులు ప్రత్యేక సాంస్కృతిక కా ర్యక్ర మాలు ప్రదర్శించారు.ఈ సందర్భంలో విద్యార్థులకు వి నాయకుని మహిమ,పర్యావ రణహిత విగ్రహాల ప్రాముఖ్య తపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వా రందరికీ పాఠశాల యాజమా న్యం ధన్యవాదాలు తెలుపు తూ, అందరికీ వినాయక చవి తి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ సుభానోద్దీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

*పరకాల ఆగస్ట్ 26 (ప్రభాత వార్త)*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని ఆ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపు మేరకు మంగళవారం పరకాల మండలం కామారెడ్డి పల్లి,అలియాబాద్, పోచారం గ్రామాలలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను బీఆర్ఎస్ అభ్యర్థులే పూర్తి స్థాయిలో గెలుపొందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని కోరారు

# వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డాక్టర్ గడ్డం కృష్ణయ్య తెలియజేశారు. కేయూ బీసీ టీచర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఒక బుద్ధి జీవుల సమూహంగా దేశవ్యాప్తంగా వెనుకబడిన తరగతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ గా కృషి చేస్తామని తెలియజేశారు. 44మంది కార్యవర్గంతో కేయూ బీసీ టీచర్స్ అసోసియేషన్‌ని ఏర్పాటు చేశామని, ఈనెల 30 శనివారం మానవీయ శాస్త్రాల భవనంలో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తామని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ తండు నాగయ్య, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ బ్రహ్మయ్య, ట్రెజరర్‌గా డాక్టర్ బి.సతీష్, ఇతర కార్యవర్గ సభ్యులుగా వివిధ హోదాలలో డాక్టర్ రాధిక, డాక్టర్ సునీత, డాక్టర్ కవిత, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ బూరశ్రీధర్, డాక్టర్ శ్యాంసుందరా చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కార్యవర్గానికి కాకతీయ విశ్వవిద్యాలయం ఈసీ మెంబర్ డాక్టర్ చిర్రా రాజుగౌడ్, బీసీసెల్ మాజీ డైరెక్టర్ ఆకుతోట శ్రీనివాస్, బీసీ నాయకులు డాక్టర్ తిరునహరి శేషు అభినందనలు తెలియజేశారు. కేయూలో కూడా బీసీలకు జనాభా ప్రాతిపదికన 56శాతం పరిపాలన పదవులు కేటాయించాలని కార్యవర్గం తీర్మానం చేసింది.

## మట్టి గణపతినే పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 26 ప్రభాతవార్త :**




పర్యావరణాన్ని కాలుష్యం చేసే విగ్రహాలను కాకుండా పర్యావరణాన్ని రక్షించే వినాయక విగ్రహాలను పూజించాలని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం పేర్కొన్నారు. మంగళవారం కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో తయారు చేయించిన మట్టివిగ్రహాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగిస్తూ వినాయకుడు పుట్టింది పార్వతీదేవి మేని నలుగు మట్టి నుంచే కాబట్టి అందుకే ఆయన విగ్రహాన్ని మట్టితోనే చేసి పూజించాలని అప్పుడే మనకు ముక్తి లభిస్తుందని, వినాయకచవితికి ఉపయోగించే మట్టి వినాయకుడి ప్రతిమ గానీ, పత్రిగానీ ప్రకృతికి ప్రతిరూపాలే. అదేవిధంగా మట్టి వినాయకుడిని మాత్రమే పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు మనవంతు బాధ్యతను నిర్వర్తించినట్టు అవుతుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ వినాయకుడి బొమ్మని మట్టితోనే చేయాలని శాస్త్రం చెబుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఎస్.శ్రీదేవి, ఎ.శ్రీలత, డా.ఎ.రమేష్, డా.ఎన్.చందర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృక్షశాస్త్ర విభాగానికి ప్రొజెక్టర్ బహుకరణ

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2023-25 విద్యా సంవత్సరానికి చెందిన ఎంఎస్‌సి (వృక్షశాస్త్రం) విద్యార్థులు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని వృక్ష శాస్త్ర విభాగానికి ప్రొజెక్టర్ బహుకరించారని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. అంబేద్కర్ వర్సిటీ ఎమ్మెల్సీ వృక్షశాస్త్ర విభాగం తరపున కొట్టే తిరుపతి ప్రొజెక్టర్ అందజేశారని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, విభాగం అధిపతి డాక్టర్ శ్రీధర్ రావు, డాక్టర్ కర్ణాకర్ రావు, డాక్టర్ కొమురయ్య, డాక్టర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 26 ప్రభాతవార్త :**




కె.యు. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో (కోఎడ్యుకేషన్) మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ లో భాగంగా, విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైబర్ క్రైమ్ విభాగం ఎసిపి గిరికుమార్, ఎ.ప్రశాంత్‌కుమార్, కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కె.అనితా రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల నివారణ, సురక్షితమైన ఇంటర్నెట్ పద్ధతులు, ఆర్థిక మోసాలను నివారించడానికి చర్యలు వంటి కీలక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎసిపి గిరి కుమార్ విద్యార్థులు సైబర్ భద్రత గురించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డిజిటల్ ప్రపంచంలో సరైన జాగ్రత్తలు తీసుకోవడంవల్ల తమను తాము మాత్రమే కాకుండా సమాజాన్ని కూడా రక్షించుకోవచ్చని నొక్కి చెప్పారు. డాక్టర్ కె.అనితా రెడ్డి విద్యార్థులు సామాజికంగా అవగాహన కలిగి, బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలని ప్రోత్సహిస్తూ ఒక సంక్షిప్త సందేశాన్ని అందించారు. కె.యు. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (కో ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమణ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించగా విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

## కేయూలో మట్టిగణపతిలు పంపిణీ

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 26 ప్రభాతవార్త :**




కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం బయో టెక్నాలజీ యూనిట్ అధ్వర్యంలో క్యాంపస్‌లో 55 మట్టి గణపతులను, గణపతిపూజలో వాడె 21రకాల పత్రీ, వాటి శాస్త్రీయ నామం, వాటి ఉపయోగాలు, పర్యావరణ అవగాహన వివరాలతో కూడిన పాంప్లేట్ వితరణ చేసినట్టు విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపస్ లోని వివిధ విభాగాలు, కార్యాలయాలలో, ఆఫీస్‌లలో మట్టి గణపతులను పంపిణీచేశారు. పర్యావరణ పరిరక్షణలో పండుగలను పర్యావరణహితంగా జరుపుకోవాలని, ప్రకృతికి అనుసంధానించే విధంగా పండుగల నిర్వహణలో అవగాహనా కల్పించటంలో జాతీయ సేవా పథకం వాలంటీర్‌లు ముందు ఉండటం అబినందనియం అని పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల అన్నారు. పరిక్షల విభాగ అదనపు నియంత్రణ అధికారులు డాక్టర్ తిరుమల దేవి, డాక్టర్ పి.వెంకటయ్య, డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య, జాతీయ సేవాపధకం బయో టెక్నాలజీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ టి.రాధిక, వాలంటీర్ పాల్గొన్నారు.




## మట్టితో చేసిన ప్రతిమలనే వాడండి

**భద్రకాళి ఇ ఓ రామల సునీత**

**భద్రకాళి ఆలయంలో భక్తులకు అవగాహన కార్యక్రమం**

**వరంగల్ జిల్లా బ్యూరో,26 ఆగస్టు, ప్రభాత వార్త**



వినాయక చవితి సందర్భంగా భక్తులు మట్టితో చేసిన వినాయకులనే వాడాలని భద్రకాళి ఆలయ ఇ ఓ రామల సునీత అన్నారు. కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, తెలంగాణా, హైదరాబాదు ఆదేశముల మేరకు పర్యావరణ నియంత్రణ మండలి (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) వారి సౌజన్యంతో మంగళవారం దేవాలయమును సందర్శించిన భక్తులకు మట్టితో చేసిన గణపతి ప్రతిమలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈఓ రామల సునీత, అర్చకులు మరియు సిబ్బంది భక్తులకు వినాయక మట్టి విగ్రహాలను వితరణ చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ ఉత్తర్వుల ప్రకారం భక్తుల కాలక్షేపమునకు దేవాలయములో గడ్డం సుదర్శన్ బృందం గరుడాచల నాటకం "చెంచులక్ష్మి ్మ" చిందు యక్షగాణం ప్రదర్శించారు. అనేక మంది భక్తులు వీక్షి ంచారు. మంగళవారం పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

## వ్యాధిగ్రస్తులకు ఆహార కిట్లు పంపిణీ

**భీమదేవరపల్లి ఆగస్టు 26 ప్రభాతవార్త:**

ముల్కనూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో క్షయ వ్యాధిగ్రస్తులకు ఆహార కిట్లు పంపిణీ చేశారు. మంగళవారం రోజున క్షయ వ్యాధిగ్రస్తులకు వైద్య అధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి చేతుల మీదుగా ఆహార కిట్లు వ్యాధిగ్రస్తులకు పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లం అప్పయ్య జిల్లా అక్షయ నివారణ అధికారిని డాక్టర్ హిమబిందు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాల సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ మల్లీశ్వరి ఫార్మసీ ఆఫీసర్ జ్యోతి సూపర్వైజర్ రాజయ్య రత్న భారతి రాజు సురేందర్ జి మహేందర్ ఏం ఏం వనజ సత్యవేద ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు



# ఎంబీబీఎస్ సీట్‌సాధించిన గిరిజన విద్యార్థి సుజిత్‌కు ఘనసన్మానం

**జనగామ టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

2025 నీట్ పరీక్షలో ఎస్‌టి కేటగిరీలో ఆల్ ఇండియాలో 62వ ర్యాంకు సాధించి ఎయిమ్స్ భోపాల్ నందు ఎంబిబిఎస్ సీట్ పొందిన జాటోత్ సుజిత్‌ను, వారి నాన్న జాటోత్ గోరిసింగ్‌ను జనగామ జిల్లాకేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం, స్టాఫ్ సెక్రటరీ బి.వాసు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం, స్టాఫ్ సెక్రటరీ వాసు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే జీవితం పట్ల ఒక ఆలోచన, సాదించాలనే సంకల్పం, తాముఎంచుకున్న మార్గంలో ఎన్ని కష్టాలు ఎదురైనా తలవంచకుండా చివరి వరకు ప్రయత్నం చేసి



తమ ఆశయాన్ని సాధించాలని, చదువుతోపాటు మంచి జ్ఞానాన్ని పొందడానికి పేదరికం అడ్డుకారాదన్నారు. మారుమూల గిరిజన తండాలో పుట్టిన జాటోత్ సుజిత్ ఉన్నత ఆశయంతో సంకల్ప బలంతో జాతీయస్థాయిలో 62వ ర్యాంకు సాధించి ఎయిమ్స్ భోపాల్లో సీటు సాధించడం మనకు ఆదర్శమన్నారు. అనంతరం జాటోత్ సుజిత్ మాట్లాడుతూ చిన్నప్పటినుండి డాక్టర్ కావాలనే కోరికతో పట్టుదలతో సంకల్పంతో చదివానని, ఈ దేశంలో ఇప్పటికీ పేదవారికి సరైన విద్యా, వైద్యం అందుబాటులో లేదని, అలాంటి పేదవారికి సహాయం చేయాలనే కోరిక ఉందని, మంచి డాక్టర్‌గా పేరు తెచ్చుకొని నేను పుట్టిన ప్రాంతానికి, మా తల్లిదండ్రులకు మంచి పేరు తేవడానికి ప్రయత్నం చేస్తానని, ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ మంచి గోల్ నిర్ణయించుకొని దానికోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయరాం, రాములు, పరమేశ్వర్, రాజయ్య, శత్రు, సారయ్య, స్వరూప, స్వాతి, భిక్కు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా మట్టివినాయకుల తయారీలో విద్యార్థులు

**జనగామ కల్చరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త :**



వినాయక చవితి సందర్భంగా జనగామ పట్టణంలోని స్థానిక వీవర్స్ కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాలలో మట్టివినాయకులను తయారు చేయడంలో ఉత్సాహం చూపించారు. ఈసందర్భంగా మంగళవారం పాఠవాలలో విర్యార్థులను ప్రకృతికి పరిచయం చేస్తూ మట్టివినాయకులను రూపొందించాలని ఆలోచనతో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల సమక్షంలో పిల్లలందరినీ కూడా జట్లు జట్లుగా విభజించి మట్టివినాయకుల తయారీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు తమ సృజనాత్మకతతో విభిన్నరకాల మట్టివినాయకుల తయారీలో ఉత్సాహం చూపించారు.

# విద్యార్థి ఆరోగ్య ప్రొఫైల్‌కార్డు వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

విద్యార్థి ఆరోగ్య ప్రొఫైల్ కార్డు వాల్ పోస్టర్‌ను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా విడుదల చేశారు. మంగళవారం ఐడీఓసి సమావేశ మందిరంలో విద్యార్థి ఆరోగ్య ప్రొఫైల్ కార్డు వాల్ పోస్టర్ విడుదల సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి ఆరోగ్య ప్రొఫైల్ కార్డు ద్వారా ప్రతీవిద్యార్థి ఆరోగ్యానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం, ప్రాణ సూచికలు నమోదు చేయుటకు ఇది ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా జిల్లా పరిధిలోని హాస్టళ్లలో, ప్రభుత్వ నివాస పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధికి ఇది తోడ్పడుతుందని తెలిపారు. ఈ యొక్క విద్యార్థి ఆరోగ్య ప్రొఫైల్ కార్డు ప్రతి విద్యార్థికి తప్పకుండ ఉండాలని, ఇందుకు అధికారులు సరైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ కె. మల్లిఖార్జునరావు, ప్రోగ్రాం అధికారులు, జిల్లా ఆరోగ్య శాఖాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ స్కూల్ హెచ్‌ఎంలు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాసమస్యలపై బీజేపీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి

**నర్మెట, ఆగస్టు 26 ప్రభాతవార్త :**



గ్రామాలలో కోతుల బెడద, వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని, దినదినం ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, పారిశుద్ధ్యం కొరవడి దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని బిజెపి మండలశాఖ అధ్యక్షుడు ధరావత్ రాజునాయక్ అన్నారు. ఈసందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై తహసిల్దార్ మొహసిన్ ముస్తబా కు మంగళవారం వినతిపత్రం అందించారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, తండాలకు సరైన రోడ్డు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అత్యవసర పరిస్థితుల్లో 108వాహనం రాలేని దుస్థితి నెలకొందన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని తక్షణం స్పందించాలని ఆయన ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెవుల రాజు, ఉపాధ్యక్షుడు రాజబోయిన జాంగిర్, జిల్లా మండల నాయకులు జంగిటి నాగేశ్వర్, మెతుకు సిద్ధులు, పాతురు నారాయణరెడ్డి, అవినాష్, పులి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి

**రఘునాథపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలంలోని స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో తహశీల్దార్ ఫణికిషోర్‌కు వినతిపత్రం అందించారు. రఘునాథపల్లి మండలం లో ఉన్న సమస్యలు పరిష్కారంచేసే విషయంపై రఘునాథపల్లి మండలకేంద్రంలో డిసిసి బ్యాంక్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఖిలాషాపురం గ్రామంలో పీఏసీఎస్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా జిల్లాలో పెద్ద రెవెన్యూ గ్రామమైన ఖిలాషాపురం రెండు రెవెన్యూ గ్రామాలలో విభజించాలని, మండలంలో ఉన్న అన్ని చెరువులు గోదావరి జిల్లాలతో నింపాలని. అదేవిధంగా కొన్ని గ్రామాలలో కంకర పోసి వదిలిపెట్టిన రోడ్లను వెంటనే పూర్తి చేయాలని, మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థుల సౌకర్యం కొరకు మండలంలోని అన్ని గ్రామాలకు బస్సుసౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కావటి ముత్యాలు, సీనియర్ నాయకులు వల్లాల ఉపేందర్, సాయిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, లెక్కల దామోదర్‌రెడ్డి, ఆకుల రామచంద్రం, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యావర రాజు, మండల ప్రధానకార్యదర్శులు ఉడుత రంజిత్, తుమ్మలపల్లి సోమేశ్వర్, బోల్ల అఖిల్, ధీరావత్ కిషన్, కట్ట రాజేష్, బాల్నే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# కలెక్టర్ ఎస్కార్ట్ వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

## - పరిస్థితి విషమం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జనగామ జిల్లా కలెక్టర్ ఎస్కార్ట్ వాహనం ఓ వ్యక్తిని ఢీకొనగా అతడి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన మంగళవారం జరిగింది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా జనగామ జిల్లా తరిగొప్పుల మండలం నుంచి జనగామకు వస్తుండగా జనగామ-సిద్దిపేట మెయిన్‌రోడ్డులోని జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద కలెక్టర్ వాహనం ముందుకు వెళ్లిన అనంతరం డ్రైవర్ గోపాల్ నడుపుతున్న(డీడబ్ల్యూఓ-డ్రైవర్) ఎస్కార్ట్ వాహనం డివైడర్ పక్కనుంచి జనగామ మండలం పెద్దరామన్‌చర్ల గ్రామానికి చెందిన నాయిని భిక్షపతి (70) ఒక్కసారిగా రావడంతో అతడిని ఢీకొంది. ఈసంఘటనలో భిక్షపతికి తల, నడుమకు బలమైన గాయాలు కాగా, వెంటనే జనగామ జిల్లా ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు. కాగా, నాయిని భిక్షపతి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లకు పింఛన్‌కిట్ల పంపిణీ

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



అర్హులైన వారికి పింఛన్ల పంపిణీ మరింత మెరుగ్గా జరిగేందుకు జిల్లాలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు కొత్త మొబైల్ ఫోన్లు, ఫింగర్ ప్రింట్ డివైస్లు ఇతర సాంకేతిక పరికరాలు కిట్లను మంగళవారం కలెక్టరేట్లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం సెట్లు 167జిల్లాకు మంజూరయ్యాయని, ఆధునిక పరికరాల ద్వారా ఫేస్ రికగ్నైజేషన్ సులువుగా జరుగుతుందన్నారు. లేదంటే మంత్ర డివైస్ ద్వారా గాని ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా గాని ఫించను పంపిణీ చేయవచ్చన్నారు. అతి తక్కువ సమయంలో ఈ పరికరాలతో ఎక్కువ మందికి పింఛన్లు పంపించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ వసంత, ఏపీడీ నూరోద్దీన్, డీపీఎం పెన్షన్స్ ఎ. సతీష్, గిరిబాబు, ఆన్లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, పోస్టల్ డిపార్ట్మెంట్ ఎఎస్‌పీ కృష్ణ, నవీన్, సిహెచ్.భాస్కర్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ పాల్గొన్నారు.

# జిల్లాకు ఆరు భవిత పాఠశాలలు మంజూరు..

**జనగామ టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :**

జిల్లాకు ప్రత్యేక అవసరాలు కలిగిన బాలల కొరకు జిల్లాలో 3ఉండగా, నూతనంగా మరో ఆరు భవితకేంద్రాలు మంజూరు అయ్యాయని అదనపు కలెక్టర్, ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆధ్వర్యంలో సమగ్రశిక్ష కింద జనగామలో భవితకేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోగా 12 మండలాల్లో విద్యార్థులు ఎక్కువగా ఉన్నచోట 9భవిత కేంద్రాలు అన్ని వసతులతో విద్యార్థులకు అందుబాటులో తెచ్చేందుకు రూ.68లక్షల 87వేల నిధులు కేటాయింపు జరిగినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.

నర్సంపేట వార్త

# అసత్యపు ఆరోపణలకు పాల్పడుతున్న బిఆర్ఎస్ నాయకులు

నెక్కొండ, ఆగస్టు 26, ప్రభాతవార్త

యూరియా పంపిణీపై వాస్తవాలు తెలుసుకొని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడాలని అవాస్తవాలు, అసత్య ఆరోపణలు చేసి బురదచల్లడం ఏమాత్రం సరైంది కాదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కిఅశోక్, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం నెక్కొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో నిలబడి ఒక రైతు చనిపోతే అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సినిమా టాకీస్ లో క్యూ లైన్ లో నిలబడి చనిపోతే సినిమా వాళ్ళు బాధ్యులు అవుతారా అని రైతులను హేళన చేసి మాట్లాడిన బిఆర్ఎస్ మంత్రి అట్టి విషయాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మర్చిపోయిన రైతులు మాత్రం మర్చిపోలేదన్నారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నర్సంపేట నియోజకవర్గంలో



తన ఉనికిని కోల్పోతున్నమని గ్రహించి ధర్నాలు చేస్తుందన్నారు. రైతుల గురించి మాట్లాడడం తన ఉనికిని కాపాడుకోవడానికి అని రైతులు అందరికీ తెలిసిన విషయమే అన్నారు యూరియా కొరత దేశమంతటా బిజెపి మరియు ఇతర రాష్ట్రాల్లో కూడా కొరత ఉన్న విషయం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి తెలవకపోవడం సిగ్గుచేటు అన్నారు. యూరియా కేంద్ర ప్రభుత్వమే అన్ని రాష్ట్రాలకు అందించాలన్నారు అది కూడా తెలియకపోవడం విచారకరమన్నారు. అభివృద్ధిపై ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మీద ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఎందుకంటే మీకు వచ్చిన సిడిఎఫ్ నిధులను కూడా ఖర్చు చేయని దద్దమ్మ సుదర్శన్ రెడ్డి చంద్రుగొండ నుండి బంజరు పెళ్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయించి పూర్తి చేసింది కనిపించడం లేదా అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, పోలిశెట్టి భాను ప్రకాష్, మండల కార్యదర్శి కర్ర చెన్నారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెర బోయిన రమేష్, నెక్కొండ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీకాంత్, లైసెట్టి వినయ్, నెక్కొండ తండా కాంగ్రెస్ నాయకులు భానోత్ శ్రీకాంత్, చాగంటి రాము తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నల్లబెల్లి ఆగస్టు 26 ప్రభాతవార్త



మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ గోనె రాంబాబు తండ్రి యాకయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ మృతుని కుటుంబాన్ని మంగళవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించడం తోపాటు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ముందుగా మృతదేహంపై పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు జెట్టి వేణు మాజీ ఎంపీటీసీ పాలవు రవీందర్రావు కస్తోజు రామ్మూర్తి మధు గోలియా రాజు నాయక్ సంపత్ పాల్గొన్నారు.

## బ్రిడ్జిని ఎత్తు పెంచాలని అధికారులను కలిసిన అలంకానిపేట గ్రామస్తులు

నెక్కొండ, ఆగస్టు 26, ప్రభాతవార్త

బంజారాహిల్స్ సాగర్ సొసైటీ ఎన్‌హెచ్ఏఐ నేషనల్ ఆఫీస్ హైదరాబాద్ నాగపూర్ నుంచి విజయవాడ నేషనల్ హైవే గ్రీన్ ఫీల్డ్ రోడ్డు బ్రిడ్జి ఎత్తు పెంచే విషయమై మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ అలంకానిపేట గ్రామస్తులతో మంగళవారం హైదరాబాద్ తెలంగాణ రీజనల్ ఆఫీసర్ శివశంకర్‌ని కలిసి బ్రిడ్జి నిర్మాణం అతి తక్కువ 14 ఫీట్ల ఎత్తు నిర్మాణంలో జరుగుతున్న బ్రిడ్జి రోడ్డు విషయమై ఆపుదల చేసి సరైన ఎత్తు సుమారు 20 ఫీట్లకు పెంచే విధంగా అనుమతులు ఇవ్వవలసిందిగా కోరారు. సంబంధిత ఆఫీసర్‌ని కలవడం జరిగిందని దానికి రీజనల్ ఆఫీసర్ శివశంకర్ స్పందించి ఇట్టి విషయమై తప్పకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి ఎత్తు పెంచే విషయంలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ మార్క్ ఫైడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ సర్పంచ్ మాదాసు రవి, మాజీ వైస్ ఎంపీపీ కర్పూరపు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బల్ల వెంకన్న, మాజీ నాగెల్లి శ్రీనివాస్ సొల్లేటి రవికుమార్, మల్లం కొండయ్య, ఎర్ర లక్ష్మీ నారాయణ, మాదాసు సదానందం, బోల్ల భూపాల్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఆదాయం పెంపునకు కృషిచేయాలి

నర్సంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపోను ఈడీ కరీంనగర్ జోన్ వ్. సోలమన్ సందర్శించారు. ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, కొత్తరూట్ లకు బస్సుల ఏర్పాటు, వస్తున్న ఆదాయంపై ఈడీ నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన టీంబ్యాంటి ఉద్యోగుల సమావేశంలో ఈడి మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షి తంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల పాత్ర కీలకమని తెలిపారు. రవాణా వ్యవస్థలో అతిపెద్ద సంస్థ అయిన ఆర్టీసీ నిత్యం వేలాదిమంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతుందని తెలిపారు. డ్రైవర్గా విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ ప్రయాణికుల భద్రతను దృష్టిలోఉంచుకొని నిరంతరం అప్ర మత్తంగా ఉంటూ సురక్షి త ప్రయాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఆర్టీసీ ఆదాయం పెంపుకు సిబ్బంది కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలోనే ఉత్తమ రీజియన్గా వరంగల్‌ను నిలిపేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. డిపో ఆవరణలో మొక్కను నాటారు. డిపో అధికారులు రాజశేఖర్ , రంజిత్ సూపర్ వైజర్లు, సెక్యూరిటీ హెడ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నర్సంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త



పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట మున్సి పాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్ కు చెందిన అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడ ఇవ్వని అసమర్థ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని పిల్లలు జన్మించిన తర్వాత అర్హులైన రేషన్ కార్డు లలో పిల్లలను చేర్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే గాని అవకాశం రాలేదు అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు తో పాటు రేషన్ కార్డులో పిల్లలు లేని వారి పేర్లను చేర్చే కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేద బడుగు బలహీన మైనార్టీ అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్కొక్క నియోజకవర్గానికి దాదాపు 5000 ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం ప్రారంభమై బెడ్ లెవెల్ వచ్చిన ప్రతి ఇంటికి లక్ష రూపాయలు మొదటి బిల్లు, సజ్జ లేవల్ నిర్మాణం అయిన వాటికి రెండు లక్షలు బిల్లు వచ్చిందని అన్నారు, ఈ కార్యక్రమంలో వాట్ ఆఫీసర్ శ్రీకాంత్ రేషన్ డీలర్ శశిరేఖ, చంద్రమోళి కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# పీడిత పేద ప్రజల అభ్యున్నతికి కృషిచేసిన విప్లవ యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి

నర్సంపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త

విప్లవ ధృవతార, కమ్యూనిస్టు దిగ్గజం, ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఉత్తమ పార్లమెంటేరియన్, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీడిత పేద ప్రజల అభ్యున్నతికి కృషిచేసిన విప్లవ యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థ సారథి అన్నారు. మంగళవారం నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎస్ ఆర్ వొకేషనల్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్థ సారథి మాట్లాడుతూ 1942లో మహబూబ్



నగర్ జిల్లా కొండ్రావుపల్లిలో జన్మించిన సుధాకర్ రెడ్డి గారు 1960 వచ్చేసరికి ఏఐఎస్ఎఫ్ విద్యార్థినేతగా ఎదిగి 1966 లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న గొప్ప విప్లవ కారుడని 2007 నుండి జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ 2012 నుండి 2019 వరకు సిపిఐ మూడు పర్యాయాలు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని, రాజకీయాలలో అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్న నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణకు మారుపేరుగా పార్టీలో అంచలంచలుగా ఎదిగినారని, వక్తగా మార్క్సిస్ట్ సిద్ధాంతకర్తగా ఎదిగిన నేత అని తెలిపారు. 1998లో 2004లో నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చి నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా కృషి చేసి ఉత్తమ పార్లమెంట్ పార్లమెంటరియన్ గా పేరు తెచ్చుకొని అనేక కమిటీలలో బాధ్యతలు నిర్వహించిన గొప్ప మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బానోతు స్టాలిన్, పాలక పవన్, భూక్య రాకేష్, పిట్టల అజయ్, కొలుపురు బన్నీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, ఆగస్టు 26, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది తాటికాయల కుమారస్వామి(శ్రీను) అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను పంచాయతీ సిబ్బంది పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. పంచాయతీ కార్యదర్శి ముక్కెర ఆనంద్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ ను తనిఖీ చేసిన సీఐ మల్లేష్

చిట్యాల, ఆగస్టు 26 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ ను సీఐ మల్లేష్, ఎంపీడీవోలు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాల గదిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. కార్యక్రమంలో ఎంపీ ఓ రామకృష్ణ, విద్యార్థులు ఉన్నారు.

## అంగన్ వాడి కేంద్రాలనే ఫ్రీ ప్రైమరీ స్కూళ్ళు గా అప్ గ్రేడ్ చేయాలి

### అదనపు కలెక్టర్ కు అంగన్ వాడి టీచర్ల వినతి

చిట్యాల, ఆగస్టు 26 ప్రభాతవార్త:



పాఠశాలల్లో నూతనంగా ఏర్పాటు చేయబోయే ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ విధానాన్ని ప్రభుత్వం రద్దుచేసి, అంగన్ వాడి కేంద్రాలనే ప్రీ ప్రైమరీ స్కూళ్లు గా అప్ గ్రేడ్ చేయాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు చింతల సంధ్యారాణి , ప్రధాన కార్యదర్శి రజితలు డిమాండ్ చేశారు. ఈ మేరకు అంగన్ వాడి టీచర్లు, హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాలను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే ప్రభుత్వ నూతనంగా శ్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ విధానాన్ని తీసుకువచ్చిందని మండిపడ్డారు. ఖాళీ పోస్టుల ద్వారా టీచర్లు ఒక్కొక్కరు రెండేసి సెంటర్లను పర్యవేక్షి ంచాల్సి న దుస్థితి నెలపొందని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్పర్లు లేని చోట టీచర్లు వంటలు చేసి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. దశాబ్దాల కాలంగా, బదిలీలు, ప్రమోషన్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి, పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్న ప్రీ ప్రైమర్ స్కూళ్ల ఆ ఏర్పాటును రద్దుచేసి, అంగ న్ వాడి కేంద్రాలను ఆధునికరించి, ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేయాలని వినతి పత్రంలో కోరారు. వారి వెంట వర్కింగ్ ప్రెసిడెంట్ కవిత, కోశాధికారి కరుణ, ప్రచార కార్యదర్శి శ్రావణి, నాయకురాళ్లు సునీత, శోభ, తిరుపతమ్మ, ఆర్ సునీత, పద్మ, రజియా, స్వరూప, శ్రీమతి, మాలతి, జ్యోతి, లావణ్య, తదితరులు ఉన్నారు.

## విఘ్నేశ్వరుని దయతో విఘ్నాలన్నీ తొలగాలి

భూపాలపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త



వినాయక చవితి పర్వదినం సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా కుటుంబ సమేతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. సకల కార్యాలకు ప్రథమ పూజ చేసేది.. పూజించేది విగ్నేశ్వరున్నే అని, విగ్నేశ్వరుని అనుగ్రహముతో విఘ్నాలు తొలిగి అన్నింటా శుభం చేకూరాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు. ఎలాంటి విఘ్నాలు రాకుండా నిర్విఘ్నంగా అన్ని కార్యాలు నెరవేరాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ప్రతి ఇంటిలో మట్టి గణపతిని పూజించాలని, పర్యావరణహిత మట్టి గణపతిని పూజించడం శ్రేష్టమని ఎమ్మెల్యే అన్నారు. నవరాత్రి ఉత్స వాల సందర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకున్ని

## ఎస్పీ ఎదుట నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 8 మంది దళ సభ్యులు లొంగుబాటు

### - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 26 – ప్రభాతవార్త:



జిల్లా పోలీసులు, 81, 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ పజ్రల అభివద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా ఒంగిపోయిన సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్‌శాఖ కల్పిస్తునర్న సదుపాయాల గురించి తెలుసుకొని నక్స లిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలో పనిచేస్తున్న 8 మంది నిషేదిత మావోయిస్టు పార్టీ సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడుతూ... జిల్లా పోలీసులు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యకమ్రం ద్వారా ఈ సంవత్స రం జనవరి నుంచి ఇప్పటి వరకు 314 మంది మావోయిస్టు దళ సభ్యులు వివిధ హోదాల్లో డీవీసీఎంలు 4, ఏసీఎంలు 21 మంది, పీఎంలు 40 మంది, మిలీషియా సభ్యులు 116 మంది, పీఆర్‌సీ మెంబర్లు 35 మంది, డీఏకేఎంఎస్, కేఏఎంఎస్‌లు 47 మంది, సీఎన్‌ఎం మెంబర్లు 30 మంది, జీఆర్‌డీ మెంబర్లు 21 మంది జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందడం జరిగిందని అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్లు, వైద్యశాలలు, పాఠశాలలు, తాగునీటి, విద్యుత్ సౌకర్యాలు లాంటి చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, ప్రతీ మారుమూల గిరిజన ప్రాంతానికి నాణ్యమైన విద్య, వైద్య సౌకర్యాలు కల్పించడానికి పోలీస్‌శాఖ కృషి చేస్తుందని అన్నారు. భద్రాద్రి జిల్లా నుంచి ప్రస్తుతం 5 మంది సభ్యులు మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం నుంచి 81 మంది ఉన్నారని, తెలంగాణ పోలీస్‌శాఖ, భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల తరపున మావోయిస్టు పార్టీలో సభ్యులుగా పనిచేస్తున్న వారు, మావోయిస్టు పార్టీని వీడి ఇకపై వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన 8 మంది సభ్యులకు తక్షణ సహాయం కింద ప్రతీ ఒక్కరికీ రూ.25 వేల చొప్పున మొత్తం రూ.2,00,000 నగదును అందించారు. తదుపరి వారి ర్యాంకుల వారీగా మిగతా నగదును ఆధార్ కార్డులు, బ్యాంకు అకౌంట్స్ వచ్చిన తర్వాత వారి బ్యాంకు ఖాతాల్లో మిగతా మొత్తం ను చెక్కుల రూపంలో జమ చేయబడుతుందని అన్నారు. లొంగిపోయిన వారిలో చత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజీపూర్ జిల్లాకు చెందిన వెట్టి సోందా, ముచాకి లక్మీ, ఓఎం లక్ష్మణ్, పోడియం కోసా, మెడం ఐకోసా, మడవి నందు, ఓరం సోముడు, మడవి ఊరా ఉన్నారు.

## గాంధీ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహములు

### - పంపిణీ చేసిన డీఎస్పీ సతీష్‌కుమార్

పాల్వంచ టౌన్, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

గాంధీ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మట్టి వినాయక విగ్రహాలు, వ్రతకల్పము పుస్తకములు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ సతీష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గాంధీ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో ఇంత చక్కటి కార్యక్రమం చేయడం, నేను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని, ఎందుకంటే యూత్ వినాయక మట్టి ప్రతిమలు, వినాయక వ్రతకల్పము పుస్తకములు పంపిణీ చేయడం జరుగుతుంది రోజుల్లో అందరూ ప్లాష్ ఆఫ్ పారిస్ గణేశుని తీసుకొని నిమజ్జనం చేస్తున్నారు. దానివల్ల నీరు కలుషితమై ఎక్కువగా అనారోగ్యం క్యాన్స ర్ వంటి జబ్బులు వచ్చే అవకాశం ఉంది. ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో ఇంతటి చక్కటి కార్యక్రమం నిర్వహించినందుకు యూత్ పిల్లలకు శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం వినాయక చవితి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజులు జరిగే నవరాత్రులను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ ఫౌండేషన్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ శ్రీనివాసరావు శ్రావణ్ కిరణ్ సంగ్లోత్ రంజిత్ నవీన్ మీరావలి ప్రమోద్ ప్రవీణ్ ఉదయ్ కృష్ణ సదానందం తదితరులు పాల్గొన్నారు

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## చిట్టి చేతులు కలిశాయి మట్టి గణపతిని చేశాయి

### నేటి నుండి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు

చిట్యాల, ఆగస్టు 26 ప్రభాతవార్త :



భాద్రపద శుద్ధ చవితి బుధవారం నుండి ప్రారంభం అవుతుంది. విఘ్నాలను తొలగించాలని భక్తులు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి నవరాత్రులు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు చేస్తారు. బుధవారం నుండి ప్రారంభమయ్యే వినాయక చవితి ఏర్పాట్లలో మండపాల నిర్వాహకులు నిమగ్నమయ్యారు. కాలుష్య నివారణ కోసం మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలనే ప్రచారంలో భాగంగా చిన్నారులు వాళ్ల చేతులకు పని చెప్పి మట్టి గణపతి విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఆది దేవుడైన గణపతి ఉత్స వాలు మండలంలో అత్యంత వైభవంగా ప్రతి ఏటా జరుగుతూ ఉంటాయి. గణపతి ఏర్పాట్ల విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని పోలీసులు ముందస్తుగా అనేక సూచనలు, షరతులు చేశారు. గణపతి ఏర్పాట్లకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. వాడ, వీధుల్లో, ప్రతి ఇంటిలో గణపతి దేవుడు కొలువుతీరి నేడు భక్తులకు దర్శనమిస్తాడు. వినాయకుడికి ఇష్టమైన లడ్డూలను , పాయసాన్ని తయారుచేసి నైవేద్యంగా సమర్పిస్తారు. చవితి రోజు చంద్రుణ్ణి చూసిన భక్తులకు నీలాప నిందలు వస్తాయని, వాటిని ఎదుర్కొనేందుకు నవరాత్రులు గణపతికి పూజలు చేస్తే తొలగిపోతాయని చరిత్ర చెబుతుంది. ఏది ఏమైనా నవరాత్రి ఉత్స వాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మండల అధికారులు కోరుచున్నారు.

## ప్రతి ఉపాధ్యాయుడు కృత్యాధార పద్ధతిలో బోధించాలి

### ఎంఈఓ కోడెపాక రఘుపతి

చిట్యాల, ఆగస్టు 26 ప్రభాతవార్త:



ప్రతి ఉపాధ్యాయుడు కృత్యాదార పద్ధతిలో పార్టీ అంశాలను బోధించి, ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్లో టీచింగ్, లెర్నింగ్ మండల స్థాయి మేళ ను మంగళవారం నిర్వహించారు. చిట్యాల మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుని,నిఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో కృత్యాలతో హాజరై మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ కృత్యాల ద్వారా పాఠ్యాంశాలను బోధించడం వల్ల విద్యార్థులు త్వరగా నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు కృత్యాధార పద్ధతులు నేర్పడం వల్ల సృజనాత్మకత ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి రాజమోళి, సుజాత, నీలిమారెడ్డి, శంకర్, సరళ దేవి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి

**-జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశావర్కర్ల ధర్నా**

**-యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మాధవి**




మహబూబాబాద్ టౌన్,ఆగస్టు26,ప్రభాతవార్త: గత ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామి మేరకు కనీస వేతనం రూ.18వేలను వెంటనే అమలు చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కాసు మాధవి డిమాండ్ చేశారు. మంగళవార జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనం ఎదుట పెద్దఎత్తున ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్లు గత 20ఏళ్లుగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఒక వైపు ఆశాలకు పనిబారం మోపుతూ మరోవైపు వేతనాలు పెంచే విషయంలో దాటవేసే దొరణి అవలంభిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 1న తలపెట్టిన ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు కోరారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ అధికారి పవన్‌కుమార్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. కుమ్మరికుంట్ల నాగన్న, రమాదేవి, ఉపేంద్ర, కరుణ, ఆసియా, విజయ, స్వరూప, రజిత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి

**-మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్**



బయ్యారం,ఆగస్టు26,ప్రభాతవార్త: గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకుందామని అన్నారు. గణపతి ఆశీస్సులతో ప్రజల సకల విఘ్నాలు తొలిగిపోవాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో యువత ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కలసిమెలసి సొదరభావంతో నిర్వహించుకోవాలని తెలిపారు. వినాయక నిమజ్జనం రోజున ఉత్సవ కమిటీ బాధ్యులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## స్కూల్ బస్సును ఢీకొట్టిన లారీ

**-లారీ డ్రైవర్‌పై కేసు నమోదు**

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు26,ప్రభాతవార్త:



మహబూబాబాద్ పట్టణంలోని ఒ ప్రైవేట్ స్కూల్ బస్సును లారీ ఢీకొన్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. మహబూబాబాద్ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ప్రైవేట్ స్కూల్ బస్ స్థానిక బాబు జగ్జీవన్‌రాం జంక్షన్ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా మహబూబాబాద్ నుండి బయ్యారం వెళ్తున్న లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి స్కూల్ బస్సును వెనుకబాగం నుండి ఢీకొట్టాడు. ఈ ప్రమాద సమయంలో బస్సులో 35మంది పిల్లలు ఉన్నారు. అదృష్టవశాత్తు ఎవరికి ఏటువంటి ప్రమాదం జరుగలేదన్నారు. స్కూల్ బస్సు డ్రైవర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు.

## ఉపాధ్యాయులు రోల్ మోడల్‌గా ఉండాలి

**-టీఎల్ఎం మేళాను సందర్శించిన**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని వారు విద్యార్థులకు రోడ్‌మోడల్‌గా ఉండాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం అనంతారం మోడల్ స్కూల్లో నిర్వహించిన జిల్లాస్థాయి టీచింగ్ లెర్నింగ్ మటీరియల్ మేళాను సందర్శించారు. జిల్లాలోని 18మండలాల నుండి ఉపాధ్యాయులు 180ఎగ్జిబిట్‌లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకోవడానికి సహాయపడేలా ఉపాధ్యాయులు రూపొందించిన టిఎల్ఎంలను పాఠశాలలో బోధన నాణ్యత, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను ఎలా ఉపయోగిస్తున్నారో పరిశీలించారు. జిల్లాస్థాయిలో పాల్గొన్న ఎగ్జిబిట్లలో ఉత్తమమైన 8టిఎల్ఎం లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. కలెక్టర్ విద్యార్థులతో ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని వాటిని సాదించే వరకు చదవాలన్నారు. ఈ సందర్శనలో డిఈవో రవీందర్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏఎంఓ ఆజాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు

**-లయన్స్‌క్లబ్ చైర్మన్ వీరన్న**

బయ్యారం,ఆగస్టు26,ప్రభాతవార్త:




విద్యార్ధిని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ చైర్మన్ డాక్టర్ వీరన్న తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్‌పుస్తుకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్న ఊరికి, కన్న తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకరావాలంటే అది విద్యతోనే సాద్యమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి పర్కాల రవీందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నావంతు కృషిచేస్తా

చిన్నగూడూరు,ఆగస్టు26,ప్రభాతవార్త: చిన్నగూడూరు గ్రామాభివృద్ధికి తనవంతు సహాయం చేస్తానని గ్రామానికి చెందిన నల్లమల్ల సత్యంబాబు అన్నారు. చిన్నగూడూరు మండలకేంద్రానికి వచ్చిన సత్యంబాబు గ్రామస్థులు కోతుల వలన పడుతున్న ఇబ్బందులను గమనించి కోతులను పట్టించి అడవికి పంపే కార్యక్రమంలో భాగంగా మంగళవారం సత్యంబాబు తన వంతుగా రూ.15వేలు అందజేశారు. అదేవిధంగా ఉపాధ్యాయులు దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు రూ.6వేలు విరాళంగా అందజేశారు. మండలకేంద్రంలో మంచి కార్యక్రమాన్ని చేపడుతానని హామి ఇచ్చారు. దీంతో గ్రామస్థులు, ఉపాధ్యాయులు సత్యంబాబును శాలువాతో ఘనంగా సత్కరించారు.




## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల బహిరంగ వేలంపాట

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు26,ప్రభాతవార్త: సారాయి, బెల్లం సరఫరా చేస్తూ వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వరంగల్ డిప్యూటి కమిషనర్ జి.అంజన్‌రావు, జిల్లా ఎక్సైజ్ అధికారి బి.కిరణ్‌ల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 3న ఉదయం 10గంటలకు మహబూబాబాద్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.చిరంజీవి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బహిరంగ వేలంపాటలో పాల్గొనే వారు వాహన ధరలో 50శాతం నగదును ముందస్తుగా డిడి తీయాలన్నారు. వేలంపాటలో పాల్గొని వచ్చిన వాహనాన్ని తీసుకొని యెడల డిడిని జప్తు చేయడం జరుగుతుందన్నారు. వేలంపాటలో పాల్గొని వాహనం రాని వారికి డిడి తిరిగి ఇవ్వబడునన్నారు. వేలంపాటకు ధరకాస్తులను ఈ నెల 27 నుండి సెప్టెంబర్ 2సాయంత్రం 5గంటల వరకు తీసుకోవడం జరుగుతుందన్నారు. వేలం పాటలో వాహనం వచ్చిన వారు అదేరోజు మొత్తం నగదును చెల్లించాలన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకై ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు26,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు-2025కై ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఆసక్తిగల ప్రభుత్వ, ఆదర్శ, కెజిబివి, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ప్రతిపాదనలు మండల విద్యాశాఖ అధికారి ద్వారా కోరడం జరుగుతుందన్నారు. ప్రతిపాదనలను ఈ నెల 29 సాయంత్రం 4గంటల లోపు రెండు ప్రతులను సమర్పించాలని డిఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు.

# 100శాతం అక్షరాస్యత ప్రభుత్వ లక్ష్యం

నెల్లికుదురు,ఆగస్టు 26,ప్రభాతవార్త

నిరక్షరాస్యతను నిర్మూలించి 100శాతం అక్షరాస్యత సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని,అక్షరాస్యతను సాధించినప్పుడే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంఈఓ రాందాస్ అన్నారు. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వివో ఏ విలేజ్ రిసోర్స్ పర్సన్ లకు మండల స్థాయి ఒక్కరోజు ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెల్లికుదురు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గీతతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో 100శాతం అక్షరాస్యతను సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక



చర్యలు చేపడుతుందని, దీనిలో భాగంగానే గ్రామాల్లో నిరక్షరాశులను గుర్తించి పది మంది నిరక్షరాస్యులకు ఒక టీం లీడర్ ను నియమించిందని తెలిపారు. గ్రామంలోని సంబంధిత టీం లీడర్లకు మండల స్థాయిలో శిక్షణ పొందిన వివో ఏలు విలేజ్ రిసోర్స్ పర్సన్ లు గ్రామస్థాయిలో వారికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నిరక్షరాస్యత నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలన్నారు. అనంతరం మండల రిసోర్స్ పర్సన్ లు వివో ఏ లకు ఆర్పీలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీల పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు మండల రిసోర్స్ పర్సన్ లు ఎస్ చంద్రశేఖర్ లక్ష్మీ నారాయణ, మండల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్, కంప్యూటర్ ఆపరేటర్ హెచ్ ఉపేందర్, సి ఆర్ పి లు ఏ భాస్కరరావు,బి వీరస్వామి,బి కవిత, జె కవిత తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## యూరియా కోసం తప్పని తిప్పలు

నర్సింహులపేట ఆగస్టు 26 ప్రభాతవార్త



యూరియా కోసం మండలంలోని రైతులు పడుతున్న బాధలు ఇంత అంతా కాదు మంగళవారం సొసైటీ కార్యాలానికి యూరియా రావడంతో వందలాదిమంది ఉదయం 3 గంటల నుండి క్యూ లైన్ లో నిలబడి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఒకవైపు వర్షం మరోవైపు యూరియా బస్తాలు నమోదు చేయడానికి ఒక లైను తీసుకోవడానికి మరొక లైను ఏర్పాటు చేయడంతో వృద్ధులు మహిళలు కురుస్తున్న వర్షంతో యూరియా బస్తాల కోసం రైతులు పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు తీరా ఎన్నో కష్టాలు యూరియా కోసం లైన్లో నిలబడి పడినప్పటికీ రైతులకు కావాల్సిన యూరియా రాకపోవడంతో సగం మంది రైతులు వెనక్కి తిరిగి వెళ్ళిపోయారు ఇప్పటికైనా రైతుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా అందించాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు .

## పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులచే మట్టి గణపతి విగ్రహాల వితరణ

పర్వతగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త



మండలంలోని అన్నారం గ్రామంలోని పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులు పర్యావరణ అనుకూల వేడుకలను ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేకమైన, స్ఫూర్తిదాయకమైన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులు తమ చేతులతో మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు.ఈ చొరవ హానికరమైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా సహజ మట్టి విగ్రహాలను ఉపయోగించడాన్ని ప్రోత్సహించడమే కాకుండా, పర్యావరణాన్ని రక్షించడం యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామస్తులలో అవగాహన కల్పించింది.ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు నుండి ప్రశంసలు లభించాయి. స్థిరత్వం, బాధ్యత మరియు సాంస్కృతిక విలువల సందేశాలను వ్యాప్తి చేయడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించవచ్చునని చైర్మన్ అశోక్ చారి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహేందర్, డైరెక్టర్ రమేష్, ప్రిన్సిపాల్ స్వాతి, ఇంచార్జ్ శశికళ, జయంత్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

-విశ్వజెనిత్ హైస్కూల్లో....

మండల కేంద్రంలోని విశ్వజెనిత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ముందస్తు వినాయక చవితి వేడుకలని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు మట్టితో వినాయక విగ్రహాలను సుమారు 60 పైగా తయారు చేశారు. పర్యావరణానికి హానిచేసే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ను వాడకుండా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలనే వాడాలని ప్రిన్సిపల్ ఎర్రబెల్లి హరికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ విమర్శ**

కొత్తగూడెం, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌తో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా పట్టణ నాయకత్వం సుడిగాలి పర్యటన చేశారు. సిపిఎం బృందం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిశీలి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలతో సిపిఎం నాయకులు ప్రజలతో మాట్లాడారు… అనంతరం ప్రదర్శనగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు వెళ్లి స్థితిగతులను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ… సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల పోరాటం వల్ల గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్లు కట్టి ఇస్తానన్న ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లను మధ్యలోనే కట్టకుండా ఆపేసిన ప్రభుత్వం, నేటికి సుమారు ఐదు యేళ్ళు గడుస్తున్న ఒక్కటి కూడా పేదలకు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రభుత్వం మాత్రం జిల్లాకు మూడువేల ఇల్లులు మాత్రమే కేటాయించింది ఒక్క పాల్వంచ పరిధిలో ఉన్న ఇల్లు లేని వాళ్లు ..3,000 మంది పైచిలుకు ఉన్నారన్నారు. ఒకరు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అందుకే పేదలు బుద్ధి చెప్పారని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ నేటికీ డబల్ బెడ్రూంలో పునర్నిర్మాణం చేపట్టడానికి అవకాశాలు ఉన్నఅప్పటికీ ,పేదల కోసం కట్టించాల్సిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను శిథిలావస్థకు చేరడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన విమర్శించారు. అర్హులైన అందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు లేని పేదలను పరిశీలించి అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని సుదర్శన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నవరపు సత్యనారాయణ మండలపు జ్యోతి జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్ పట్టణ కార్యదర్శి పొదిల తులసీరామ్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యురాలు కె సత్య పట్టణ కమిటీ సభ్యులు కాంతి మాధవి పార్టీ సభ్యులు సునీత పద్మ అవర్ణ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం.. చెప్పులు,చెట్టు కొమ్మలు, రాల్లే క్యూలైన్లు

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 26

మండలంలో రైతాంగాన్ని యూరియా కొరత వేధిస్తోంది.. నేటికీ సక్రమంగా సరఫరా కాకపోవడంతో రైతులు వదరాని పాట్లు పడుతున్నారు మండలం లో యూరియా కొరత అధి కంగా ఉండడంతో రైతాంగం యూరియా కోసం సొసైటీల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. అయినా లాభం ఉండడం లేదు. అసలే పంట కాలం. ప్రారంభమై నాట్లు వేసి నెలరోజులు కావస్తున్న రైతులకు ఎరువులు అందక మంగళవారం ఉదయం మండలంలోని రైతు వేదిక వద్ద చెప్పులు, రాళ్లు, చెట్టుకొమ్మలు లైన్ లో పెట్టి రైతులు పడిగాపులు కాస్తున్నారు చుట్టుపక్క మండలాల్లో లేని యూరియా కొరత కొత్త మండలమైన ఇనుగుర్తి లో ఉండడం ఏమిటని ప్రశ్నిస్తూ దీంతో ఆగ్రహించిన రైతులు రైతు వేదిక ముందు కేసముద్రం తొర్రూరు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు సమాచారం తెలుసుకున్న ఎస్సై కరుణాకర్, ఏవో భూక్యా మహేందర్,రైతులను సముదాయించారు రెండు, మూడు రోజులు కాళ్లరిగేలా తిరిగినా ఒక బస్తా కూడా లభించడంలేదని రైతులు వాపో తున్నారు ఒక లారీ లోడ్ మాత్రమే రావడంతో ఒక బస్తా చొప్పున యూరియాకు రైతులు సొసైటీ వద్ద క్యూ కట్టారు. గంటల తరబడి లైన్‌లో నిలబడిన కొంత మంది రైతు లకు ఒక బస్తా యూరియా లభించగా అవసరమైన యూరియా బస్తాలు ఒకటో రెండో ఇచ్చి సరి పెట్టుకోమంటే ఎలా గంటూ రైతాంగం ప్రశ్నిస్తున్నారు రైతులకు సమాధానం చెప్పలేక ఇటు యూరియా సరఫరా అందక అధికారులు నానా తంటాలు పడుతున్నారు ఇప్పటికైనా మండలం పై నాయకులు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని యూరియా కొరతను తీర్చాలని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు



# మథర్ థెరిస్సా 115వ జయంతి

కొత్తగూడెం, ఆగస్టు 26 – ప్రభాతవార్త:

విశ్వమాత మదర్ తెరిస్సా జయంతిని పురస్కరించుకొని పాల్వంచ పట్టణ పరిధిలోని "సి" కాలనీ గెట్ కే.టీ.పీ.ఎస్. ప్రాజెక్ట్ హాస్టల్ దగ్గర విశ్వమాత మదర్ తెరిసా విగ్రహానికి కట్టూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలదండ వేసి మదర్ థెరిస్సాకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షుడు కట్టూరు శేఖర్ బాబు, బోగిని సందీప్, కిన్నెర శ్రీను, రావుల మురళి, కొండేటి జయరాజు, బర్ల విజయ కుమారి, మోకాళ్ల మంగ, ఇసనపల్లి వంశీ, దారెల్లి వెంకటేశ్వర్లు, మేశపోగు జీవన్ కుమార్, కటుకూరి అన్వేష్ కుమార్, పిన్నింటి రాజు తదితరులు పాల్గొన్నారు






# యూరియా కోసం తప్పని తండ్లాట

## పిఏసిఎస్ ముందు తగ్గని రైతుల రద్ది
## రహదారిపై రాకపోకలకు అంతరాయం



*గూడూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త*

యూరియా కోసం రైతుల తండ్లాట తప్పడం లేదు. యూరియా లోడ్ దిగుతుందని తెలిసిందే తడవుగా గ్రామాల నుండి తరలివస్తున్న రైతులు రాత్రి, పగలు విక్రయ కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్నారు. యూరియా లోడ్స్ రెగ్యులర్గా కాకుండా రెండుమూడు రోజులకోసారి వస్తుండడంతో రైతుల రద్ది విపరీతంగా ఉంటున్నది. గూడూరులోని పిఏసిఎస్ ద్వారా ఈ యూరియా విక్రయం జరుగుతుండగా నెల రోజులుగా యూరియా కొరకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. మరోవైపు రద్దీని నియంత్రించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూసేందుకు అధికారులు, పోలీసులు శ్రమిస్తునేఉన్నారు. ఎక్కువశాతం యూరియా పిఏసిఎస్ నుండే రైతులకు అందిస్తుండగా అప్పుడప్పుడు తక్కువ మొత్తంలో ఆగ్రోస్ కేంద్రాలు, ప్రైవేటు డీలర్ల ద్వారా అందించే ప్రయత్నాన్ని అధికారులు కొనసాగిస్తున్నారు. దీంతో ప్రతిరోజు గూడూరు పిఏసిఎస్ వద్ద రైతుల ఎదురుచూపులు తప్పడం లేదు. యూరియా ఎప్పుడొస్తే అప్పుడు క్యూలైన్లో ఉండేందుకు రాత్రి వేళల్లోనే పిఏసిఎస్ వద్దకు చేరుకుంటున్న రైతులు కార్యాలయ ప్రాంగణంలోని బారికేడ్స్ లో, బయట దుకాణాల ముందు నిద్రిస్తున్నారు. యూరియా లోడ్ వస్తున్నట్లు తెలిసిందే తడవుగా వేల సంఖ్యలో రైతులు పిఏసిఎస్ వద్దకు పరుగులు తీస్తుండడంతో పోలీసులు రద్దీని నియంత్రించేందుకు సమీపంలోని పాఠశాలల కాంపౌండ్లలోకి వారిని తరలిస్తున్నారు. తోపులాటలు చోటు చేసుకోకుండా గ్రూపుల వారీగా పిఏసిఎస్ వద్దకు పంపిస్తున్నారు. యూరియా కొరకు పిఏసిఎస్ ముందు రైతులు పెద్దెత్తున గుమి కూడుతుండడంతో అదే సమయంలో యూరియా పంపిణి పూర్తయ్యే వరకు రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్నది. గూడూరు-కేసముద్రం, నెక్కొండ పట్టణాలతో పాటు మండలానికి చెందిన వాగు అవతలి గ్రామాలకు కూడా వెళ్లే ప్రధాన రహదారిపైనే పిఏసిఎస్ కార్యాలయం ఉండడంతో యూరియా పంపిణి జరిగినప్పుడల్లా ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డుకు ఇరువైపులా ద్విచక్రవాహనాలు పార్క్ చేసి ఉంచడం, రైతులు రోడ్డుపై వేచి ఉండడంతో ఈ మార్గంలో వెళ్లే అన్ని రకాల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్నది. పిఏసిఎస్ వద్ద ఈనెల 23న యూరియా పంపిణి తర్వాత తిరిగి మంగళవారం మరో 356 బస్తాల యూరియా రావడంతో యూరియా కోసం సోమవారం రాత్రి నుండే రైతులు లైన్లలో ఉండడం గమనార్హం. తెల్లవారే సరికి ఈ సంఖ్య మరింత ఎక్కువ కావడంతో సుమారు వెయి మందికి పైగా రైతులు యూరియా కోసం పోటీపడ్డారు. ఒక్కో బస్తా చొప్పున యూరియా దొరికిన వారు హమ్మయ్య అంటూ వెళ్లిపోగా దొరకని రైతులు నిరాశతో ఇంటిముఖం పట్టారు. అదును తప్పి పోతున్నదంటూ ఆవేదన వ్యక్తం చేస్తూనే మరో లోడ్ కోసం ఆశతో ఎదురు చూస్తున్నారు. యూరియా తండ్లాట పోయేదెప్పుడో...ఈ రద్దీ తగ్గేదెప్పుడో అంటూ రైతుల బాధలు చూసిన వారు నిట్టూరుస్తున్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

*కేసముద్రం ఆగస్టు 26 ప్రభాతవార్త*



. మండలంలోని కల్వల గ్రామపంచాయతీ కార్యాలయం లో కేసముద్రం మండల మార్కెట్ కమిటి చైర్మన్ గంటా సంజీవ రెడ్డి చేతుల మీదిగా మంగళవారం కొత్త రేషన్ కార్డులు పంపిని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమము లో లబ్ధిదారులు,పంచాయతీ కార్యదర్శి అరుణ్ జ్యోతి,గ్రామ బిల్ కలెక్టర్ కందిపాటి నాగరాజు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి శ్రీనివాస్, పెరుమాండ్ల ఎల్లగౌడ్, కొమ్మాల జయేందర్,పెదగోని రవి ,దినేష్,యుగేందర్,మరియు గ్రామ రేషన్ డీలర్లు రాజయ్య, ఉప్పలమ్మ, రమేష్ మరియు ముఖ్య నాయకులు పాల్గున్నారు..

# డిసిపి రవీందర్ ని ఘనంగా సన్మానించిన సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్

*ఆగస్టు 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:2682025 మంగళవారం నాడు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గోపాలపురం హనుమకొండ జిల్లా అధ్యక్షులు దామర నరసయ్య డిఎస్పి రిటైర్డ్ అధ్యక్షతన ఇటీవల ఇండియన్ పోలీస్ మెడల్ సాధించిన రవీందర్ అడిషనల్ డీసీపీ ని చాంబర్లో కలుసుకొని ఘనంగా సన్మానించడం జరిగినది. ఆ సందర్భంగా గతంలో గౌరవ కమిషనర్ కి గౌరవ అదనపు డీసీపీ కి సమర్పించిన వినతి పత్రములపై చర్చించడం జరిగినది.1) 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2011 నియమా వాళిని అనుసరించి అధ్యాయం 6లో పొందుపరచబడిన విధంగా ప్రతి పోలీస్ స్టేషన్లో వృద్ధుల స్వచ్ఛంద కమిటీని ఏర్పాటు చేయుట ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని వృద్ధుల యొక్క సమాచారం సేకరించి పోలీస్ స్టేషన్ పరిధిలో రికార్డు మెయింటైన్ చేయుట ఫిర్యాదులను సత్వరమే ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుట.2) కమిషనరేట్ పరిధిలో వృద్ధుల విభాగాన్ని ఏర్పాటు చేయుట తద్వారా జిల్లాలోని కలెక్టర్ చైర్మన్గా 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం అమలు కమిటీ చేయు తీర్మాణములను కమిషనరేట్ లో పరిష్కరించుటకు వృద్ధుల విభాగాన్ని ఏర్పాటు చేయుట. 3) కమిషనరేట్ పరిధిలో పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు ఈ 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టంపై శిక్షణ తరగతులు నిర్వహించుట తద్వారా సత్వరమే ప్రాధాన్యత క్రమంలో వృద్ధుల సమస్యలు పరిష్కరించుట గాను శిక్షణ ఇచ్చుటకు అవకాశం ఇవ్వగలరని కోరుట జరిగినది. సానుకూలంగా స్పందించిన అడిషనల్ డీసీపీ ఈ విషయాల పట్ల సానుకూలంగా స్పందించి తగు న్యాయం చేకూర్చగలరని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కజాంపురం దామోదర్, తేరాల యుగంధర్, మార్క రవీందర్ గౌడ్, గంగారపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వయోజన విద్య విజయవంతం చేయాలి

*గూడూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త*



నవభారత్ సాక్షరత మిషన్ ద్వారా మండలంలోని గ్రామాలలో చేపట్టనున్న వయోజనవిద్య కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని మండల విద్యాధికారి జె రవికుమార్ కోరారు. సాక్షరత మిషన్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల నుండి ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు, ఐకెపి విఓఎలకు సంయుక్తంగా మంగళవారం గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఒకరోజు శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి గ్రామపంచాయతి నుండి ఒక ప్రభుత్వ టీచర్, ఒక విఓఎను ఎంపిక చేసి ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని, ఈనెల 28న గ్రామపంచాయతి స్థాయిలో సాక్షరత మిషన్ వాలంటీర్లకు వీరు తిరిగి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్ గా పాల్గొన్న యాకయ్య, శ్రీనివాస్లు నవభారత్ సాక్షరత మిషన్ గురించి, అమలు చేయాల్సిన తీరు గురించి, వాలంటీర్ల శిక్షణలో పేర్కొనాల్సిన అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణ, ఎపిఎం వీరయ్య పాల్గొన్నారు.

# డిసిపి రవీందర్ ని ఘనంగా సన్మానించిన సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్

*ఆగస్టు 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:2682025 మంగళవారం నాడు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గోపాలపురం హనుమకొండ జిల్లా అధ్యక్షులు దామర నరసయ్య డిఎస్పి రిటైర్డ్ అధ్యక్షతన ఇటీవల ఇండియన్ పోలీస్ మెడల్ సాధించిన రవీందర్ అడిషనల్ డీసీపీ ని చాంబర్లో కలుసుకొని ఘనంగా సన్మానించడం జరిగినది. ఆ సందర్భంగా గతంలో గౌరవ కమిషనర్ కి గౌరవ అదనపు డీసీపీ కి సమర్పించిన వినతి పత్రములపై చర్చించడం జరిగినది.1) 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2011 నియమా వాళిని అనుసరించి అధ్యాయం 6లో పొందుపరచబడిన విధంగా ప్రతి పోలీస్ స్టేషన్లో వృద్ధుల స్వచ్ఛంద కమిటీని ఏర్పాటు చేయుట ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని వృద్ధుల యొక్క సమాచారం సేకరించి పోలీస్ స్టేషన్ పరిధిలో రికార్డు మెయింటైన్ చేయుట ఫిర్యాదులను సత్వరమే ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుట.2) కమిషనరేట్ పరిధిలో వృద్ధుల విభాగాన్ని ఏర్పాటు చేయుట తద్వారా జిల్లాలోని కలెక్టర్ చైర్మన్గా 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం అమలు కమిటీ చేయు తీర్మాణములను కమిషనరేట్ లో పరిష్కరించుటకు వృద్ధుల విభాగాన్ని ఏర్పాటు చేయుట. 3) కమిషనరేట్ పరిధిలో పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు ఈ 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టంపై శిక్షణ తరగతులు నిర్వహించుట తద్వారా సత్వరమే ప్రాధాన్యత క్రమంలో వృద్ధుల సమస్యలు పరిష్కరించుట గాను శిక్షణ ఇచ్చుటకు అవకాశం ఇవ్వగలరని కోరుట జరిగినది. సానుకూలంగా స్పందించిన అడిషనల్ డీసీపీ ఈ విషయాల పట్ల సానుకూలంగా స్పందించి తగు న్యాయం చేకూర్చగలరని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కజాంపురం దామోదర్, తేరాల యుగంధర్, మార్క రవీందర్ గౌడ్, గంగారపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ఆఫీసులో భూభారతి యొక్క పనులు ఆరా తీసిన అదనపు కలెక్టర్ సంధ్యారాణి

*రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు 26*

రాయపర్తి తహసిల్దార్ ఆఫీస్ లో డిప్యూటీ కలెక్టర్ సంధ్యారాణి భూభారతి సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఎమ్మార్వో గారికి దిశా నిర్దేశం చేసినారు. భూమి రిజిస్ట్రేషన్లు ఏమున్న సరదాగా తినా పరిష్కరించాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారికి సత్వరమే పనిచేసే పెట్టాలని జిల్లా రెవిన్యూ డిప్యూటీ అదనపు కలెక్టర్ సంధ్యా రాణి గారు తెలియజేశారు.



# అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

*ప్రభాత వార్తా సుబేదారి:*

అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ప్రస్తుత స్థితిగతులపై మహిళా శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, తదితర పనుల గురించిన వివరాలను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు పనులు మంజూరై ఇంకా మొదలు పెట్టని కేంద్రాలలో వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఈజీఎస్ పథకం కింద కొత్త భవనాల నిర్మాణాలు మొదలుపెట్టనిచోట్ల వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. వరద నష్టం కారణంగా అంగన్వాడి కేంద్రాల భవన మరమ్మత్తు పనులు మంజూరైన కేంద్రాలలో పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.

బాలింతలకు ఆరు నెలల వరకు ఐరన్ పోలిక్ మాత్రాలను అంగన్వాడీ కేంద్రాల ద్వారా తప్పనిసరిగా అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, అంగన్వాడి కేంద్రాల పనితీరును తెలియజేసే విధంగా గ్రేడింగ్ ఇవ్వాలన్నారు. లోప పోషణ కలిగిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో సిడిపిఓలు విశ్వజా, స్వాతి, స్వరూప, పోషన్ అభియాన్ అధికారులు, సిబ్బంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి

**- కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రతీ విద్యార్థి అన్నిరంగాల్లో రాణించే విధంగా పోటీప్రపంచంలో నైపుణ్యంలో మెరుగు పరుస్తూ పరుగు పెట్టించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశహాల్లో విద్యావ్యవస్థ పటిష్టతకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో ఉపాధ్యాయులందరూ భాగస్వాములు అయ్యేవిధంగా తీసుకుంటున్న చర్యలపై అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీవిద్యార్థిని అన్ని రంగాల్లో రాణించే విధంగా పోటీ ప్రపంచంలో నైపుణ్యంలో మెరుగు పరుస్తూ పరుగు



పెట్టించాలన్నారు. ప్రతీవిద్యార్థి చైతన్య దీప్తి కావాలన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే విధంగా ఆత్మ ధైర్యం నింపాలన్నారు. క్రీడలపై ఆసక్తి కల్పించాలని, మహనీయుల గాధలు వివరిస్తూ, నిరంతర కార్యకలాపాలకు కార్యాచరణ రూపొందించుకోవలన్నారు. లీడర్ షిప్ ఇవ్వాలని, నాయకత్వం చేపట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. డాక్టర్, లాయర్, కలెక్టర్, పోలీస్, శాస్త్ర వేత్తలు, ఇంజనీరు లుగా అవ్వాలంటే ఏమి చదవాలో, ఎలా ఉండాలో ఆయా వృత్తులలో రాణించిన వారి గాధలను తెలియజేస్తూ, విద్యార్థులు ఆయా రూపంలో ఫోటోకు తీయించి ఎదురుగా ఏర్పాటు చేస్తే నిరంతరం గుర్తుకు వచ్చి పట్టుదల పెరుగుతుందన్నారు. ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్ వంటివి తెలియజేస్తూ జాగ్రత్తలు తీసుకునే విధంగా చైతన్య పరచాలన్నారు. అంతకు ముందు జిల్లాను ఎన్ఎఎస్‌లో దేశంలోనే తెలంగాణలో ప్రప్రథమంగా నిలపడంలో కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు చంద్ర భాను, రవికుమార్, సత్యమూర్తి, శ్రీనివాస్, గౌసియాబేగం, రామరాజు, నాగరాజు ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన డిజిటల్ పంటల నమోదు కార్యక్రమం

**ములుగు, ఆగస్టు 26, ప్రభాతవార్త :**

2025,2026 వానాకాలం సీజన్లో రైతులు వేసిన పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసుకునేందుకుగాను వ్యవసాయ శాఖ ప్రతి చర్యలు తీసుకుంటుంది. ఇందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ పంటల నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగానే ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్ గోవిందరావుపేట, తాడువాయి మండలాల్లో సైతం పంటల డిజిటల్ సర్వే మంగళవారం నుండి ప్రారంభించింది. ఆయా మండలాలలోని ప్రతి క్లస్టర్ లో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద పంటల నమోదును రైతులు చేసుకోవాల్సి ఉంటుంది. పంటలు నమోదు వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో వ్యవసాయ అధికారులు నమోదు చేస్తారు. పట్టా భూములు ఎక్కువగా విస్తీర్ణం ఉన్న భూములను డిజిటల్ సర్వే చేయడం జరుగుతుంది. ప్రతి క్లస్టర్ లోని మహిళా వ్యవసాయ విస్తరణ అధికారి 1800 ఎకరాలు డిజిటల్ సర్వే చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్క పంట క్షేత్రాన్ని సందర్శించి పంట వివరాలను ఫోన్ ద్వారా సేకరించడం జరిగి యాప్ లో నమోదు చేస్తారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరము నుండి రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ సర్వేను ప్రారంభించింది. ఈ డిజిటల్ సర్వే కారణంగా రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయడంలో ఎలాంటి అడ్డంకులు ఏర్పడవు దీనితో రైతులకు గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉంది

## గవర్నర్ యాదిలోకొండ పర్తికి వెలుగులు

**కోట్లాదినిధులతో ఆదివాసీ గ్రామంలో ప్రగతిపనులు,**

**మహిళలకు స్వయం ఉపాధికి జపాన్**

**,మలేషియవిదేశీయులతో శిక్షణ**

**పండ్లతోటల పెంపకంతో లబ్దికి దోహదం**

**వెదురుమొక్కల పంపిణీ**

**ఆర్థిక పరిపుష్టి మెరుగు**

**అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు వెల్లడి**

**మేడారం (ప్రభాతవారంత ఆగస్టు 26)**

ఆదివాసీలను అభివృద్ధిచేయలనె లక్షంతో రాష్టగవర్నర్ యాదిలో ఉంది. ఈక్రమంలొనె ములుగు జిల్లాలోని కొండపర్తి గ్రామాన్ని ఎంచుకును దత్తతతీసుకున్నారని ములుగు అదనపుకలెక్టర్ సంపత్ రావు అన్నారు. ఆగ్రామాన్ని మంగళవారం డి ఆర్ డి ఓ శ్రీనీవాస్ తోకలసి ఐ కె పి ఆద్వర్యంలో సందర్సించారు. మొదటగా కొండపర్తిలోని మహిళలను, పిల్లలను పిలిసి పండ్లమొక్కలు, మామిడి మొక్కలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. పండ్లతోటల పెంపకంతొ స్వయం ఉపాదికి దోహదపడతాయన్నారు ఎలాంటిపెట్టుబడిలేకుండా మొక్కలకు నీటిసరఫరా ఉండాలని కొద్దిపాటి ఎరువువేస్తె చాలన్నారు. ఇదిలా ఉండగా వెదురుమొక్కలను సైతం పంపిణిచేశారు. ఈమొక్కలకు ఎలాంటివి అవసరం లేకుండా పెరుగుతాయన్నారు. బాగాపెరిగిన తర్వాత ఈమొక్కలను కటింగుచేసె టీమ్ గ్రామానికి వచ్చి అమ్మిపెడతారని తెలిపారు. ఆర్థికంగా సమస్యలను పరిస్కరించుటకు ఉపయెగ పడతాయని సూచించారు. ఏడాదిలోపలనె నాటినప్రతీమొక్క దానిపెరుగుదల చూపిస్తుందన్నారు చిన్నవయస్సులోనె ఫలితాన్ని ఇస్తుందని తెలిపారు. కొండపర్తి గ్రామం రాష్టంలోనె అభివృద్దిలో ఎక్కడలేని విధంగా కొండంత వెలుగునిస్తుందన్నారు. కొండపర్తి గ్రామం దశ,దిశలో ఎన్నొరకాల పనులను చేపట్టిపూర్తిచేశారని ఆపనులను అదనపుకలెక్టర్ పరశీలించి సంతోషం వ్యాక్తంచేశారు. డి ఆర్ డి ఓ మాట్లాడుతు ఆదివాసీ గిరిజనులు ఎంతొ అదృష్టవంతులని అన్నారు. ఈగ్రామం గవర్నర్ యాదిలొ పడటం అభివృద్ధికి కోట్లాదిరూపాయలతొ ఎన్నొరకాల పనులుచేయించడం మరుపులేని విధంగా కొండపర్తి యాది ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలొతాడ్వాయి డి పి ఎం రాజు,మండల సెర్ప్ ఏ పి ఎం కిషన్ ,టి జి ఐ ఎల్ పి జిల్లా కో ఆర్డినేటర్ వెంకన్న,మండలకో ఆర్డినేటర్ యాదగిరి ఐ కె పి ఏపి ఎం శ్రీనివాస్ ,సి సి పూణే ర్సింహులు, గ్రామస్తులు



## మట్టి విగ్రహాలు వినియోగించాలి

**ప్రభాత వార్త వాజేడు**

వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను మాత్రమే వినియోగించాలని అవగాహన కల్పిస్తూ వాజేడు నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వయంగా మట్టి విగ్రహాలను తయారు చేశారు. పర్యావరణానికి హాని చేయని ప్రకృతి హితమైన వినాయక విగ్రహాలను విద్యార్థులచే తయారు చేయించి విద్యార్థులకు పంపిణీ చేశారు. కృత్రిమ విషపూరిత రసాయన రంగులచే తయారుచేసిన విగ్రహాలు వాడుట వలన వాతావరణ కాలుష్యం, జల కాలుష్యం, వాయు కాలుష్యం పెరిగే అవకాశాలు ఉన్నాయని ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అవగాహన కలిగించారు. అందరూ మట్టి విగ్రహాలని వినియోగించావిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, చల్లగురుగుల మల్లయ్య, వెంకట రమణ, రంగు ఆనంద్, పోరిక రవి కుమార్, బొగ్గం కుమార్ బాబు, కంచు ప్రభాకర్, షిండే రాజేష్, కోకిల శ్రీ రంగం, సిబ్బంది జర్పుల వస్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిపిలో నకిలీ సర్టిఫికెట్ల బాగోతం

**రికార్డులో పేరు లేకున్నా ధ్రువపత్రం జారి ఎలా..?**

**పైకం ఇస్తే ఏ పత్రమైన జారీ చేస్తారా..?**

**కాసులకు కక్కుర్తి పడి లేనిది ఉన్నట్టుగా చిత్రీకరణ**

**విచారణ చేపడితే వాస్తవ విషయాలు మరిన్ని వెలుగులోకి**

**సమాచార హక్కు చట్టం పిర్యాదు దారుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్**

**ములుగు, ఆగస్టు 26, ప్రభాతవార్త :**


చేతిలో అధికారం ఉందంటే చాలు ఎలాంటి పనైనా, ఎంతటి విషయం అయినా చాలా అవలీలగా ఆ పని చేయచ్చు. చట్టంతో కూడిన పనైనా చుట్టం లాగా చేయాల్సిందే. అది పంచాయతీ అధికారా...లేక రెవిన్యూ అధికార అనేది కాదు, పైకం కనపడితే అంతే ఒరిజినల్, నకిలీ అనే తేడా లేకుండా సర్టిఫికెట్ లను ఇవ్వడం ఆనవాయితీగా మారుతుంది. ఇంత గొప్ప కార్యం జిల్లాలోని ములుగు గ్రామ పంచాయతీ లో ఆలస్యంగా వెలుగు చూసిన వైనం. 2019 సంవత్సరంలో నాటి పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తో కలిసి చేసిన నిర్వాహకంపై జిల్లా ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

**రికార్డులో లేకున్న ఇంటి ధ్రువీకరణ పత్రం జారీ**

జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ( నాటి గ్రామ పంచాయతీ)ఏర్పడక ముందు 2019 సంవత్సరంలో జిల్లా కేంద్రానికి చెందిన మహిళ గ్రామపంచాయతీ కార్యాలయం సంప్రదించి







తమపై ఉన్న ఇంటిపై ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని కోరగా, స్పందించిన నాటి పంచాయతీ కార్యదర్శి రికార్డులను పరిశీలించి అందులో పేరు లేకున్న ఉన్నట్లుగా చిత్రీకరించి, సదర్ మహిళపై ఇంటి నెంబర్ తో కూడిన ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. దీంతో సదర్ మహిళ ఆ ధ్రువీకరణ పత్రం తో ఇంటిని తన భర్త పేరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేపించారు. అసలు గ్రామపంచాయతీ రికార్డులలో పేరు లేకున్న ,ఎటువంటి శిస్తు కట్టకున్న, రికార్డులో ఉన్నట్టుగా నాటి పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరణ పత్రం ఇవ్వడంపై జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. చేతిలో అధికారం ఉంటే లేనిది ఉన్నట్టుగా ఉన్నది లేనట్టుగా చిత్రీకరించవచ్చు అని చెప్పడానికి ఈ సంఘటననే నిదర్శనంగా చెప్పవచ్చు.

**సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి**

ములుగు గ్రామపంచాయతీ లో సర్టిఫికెట్ల జారి లో నిబంధనలు ఉల్లంఘించి ధ్రువపత్రాలను జారీ చేశారని మల్లంపల్లి కి చెందిన యువకుడు తోటకూరి శ్రీకాంత్ సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని కోరగా అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2019 సంవత్సరంలో కార్యదర్శి, సిబ్బంది సహకారంతో గ్రామ పంచాయతీ రికార్డులలో నమోదు కాని పేరు పై ఇంటి ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినట్లుగా వెళ్లడైంది. ఈ క్రమంలో వెలుగులోకి వచ్చింది ఒకటే అయినప్పటికీ గ్రామపంచాయతీలో జరిగిన ధ్రువీకరణ పత్రాలు కావచ్చు లేక ఇంటి అనుమతి పత్రాలు ఇవ్వడంలో ఇలాంటి అవకతవకలు జరిగాయని తెలిపారు. ఈ విషయాలపై జిల్లా యంత్రాంగం దృష్టి కేంద్రీకరించి పూర్తిస్థాయిలో విచారణ జరిపితే వాస్తవ విషయాలు వెలుగులోకి వస్తాయని శ్రీకాంత్ తెలిపారు.

**పైకం ఇస్తే ఏ పత్రమైన జారీ చేస్తారా..?**

ధ్రువీకరణ పత్రాలు కావాలంటే పైకం ఇవ్వాల్సిందే. అది రికార్డులో ఉన్నదైతే ఒక బేరం, లేకుంటే మరొక బేరం మాట్లాడుకుని పని జరిపించాల్సిందే అందుకు ములుగు గ్రామపంచాయతీ అడ్డగా మారిందన్న ఆరోపణలు కోకోల్లలుగా వెల్లువెత్తుతున్నాయి. పని కావాలంటే పైసలు కొట్టు పత్రాలు పట్టు అన్నట్టుగా ములుగు గ్రామపంచాయతీ అడ్డగా మారిపోయిందని ఆరోపణలు పెద్ద ఎత్తున వినపడుతున్నాయి.